జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 365 విశాఖపట్నం | సోమవారం 19 సెప్టెంబరు 2022 | 8 పేజీలు | వెల : 5.00

బహుజనులు అంటే ఎవరు..?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ ఎస్టీ,ఎస్సీ ,బీసీ ఓసి కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

## యడియూరప్పపై కేసు నమోదు



కర్ణాటక : యడియూరప్ప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బెంగళూరు డెవలప్‌మెంట్ అథారిటీ (బీడీఏ) పనుల కాంట్రాక్టుల మంజూరులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ టీజే అబ్రహాం అనే సామాజిక కార్యకర్త కోర్టులో ప్రైవేట్ కేసు వేశారు. దీంతో యడియూరప్ప, ఆయన కుమారుడు, బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్రలపై లోకాయుక్త కేసు నమోదు చేసింది. తొలుత ఈ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించడటంతో అబ్రహాం హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌ను విచారించిన హైకోర్టు యడియూరప్ప, ఆయన కుమారుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో లోకాయుక్త కేసు నమోదు చేసింది. మరోవైపు, తమపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని యడియూరప్ప వ్యాఖ్యానించారు.

## అంబేద్కర్ నా హీరో: పవన్




అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: డా.బీఆర్ అంబేద్కర్ తన హీరో అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలో ఆయన మాట్లాడుతూ ఒక మార్పు కోసం తాను ప్రయత్నిస్తున్నానన్నారు. వెనుకబడిన, అణగారిన కులాలకు అండగా ఉంటానని మాటిచ్చానన్నారు. 2019 ఓటమి తర్వాత తాను పార్టీ వదిలిపెట్టి పోతానని అనుకున్నారన్నారు. తన అపరిమిత ధనం లేదు.. ప్రజల కోసం పనిచేయాలనే తపన ఉందన్నారు. వెంటనే అధికారం చేపట్టాలనేది తన ఆలోచన కాదన్నారు. పాలసీ పరంగా నిర్ణయాలుండాలి తప్ప వ్యక్తిగతంగా ఉండకూడదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ధైర్యంగా ముందుకెళ్తానన్నారు. రాష్ట్ర విభజన తర్వాత అన్నీ ఆలోచించే అప్పుడు టీడీపీకి మద్దతిచ్చానన్నారు.

**రాజధానిపై మాటమార్చిన వైసీపీ..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిపై వైసీపీ అధికారంలోకి వచ్చాక మాట మార్చిందని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మంగళగిరిలో ఆయన మాట్లాడుతూ గతంలో అమరావతి రాజధానికి మద్దతిచ్చి.. ఇప్పుడు మూడు రాజధానులు అంటున్నారన్నారు. సభలో ఇచ్చిన మాటకు విలువ లేకుండా చేస్తున్నారన్నారు. చట్టసభల్లో చేసిన చట్టానికి విలువ లేనప్పుడు వైసీపీకి పాలించే హక్కు లేదన్నారు. జనసేన ఎమ్మెల్యేలు పది మంది ఉంటే గట్టిగా పోరాడే వాళ్లమన్నారు.

## నారా లోకేష్ 450రోజుల పాదయాత్ర


**సీఎం జగన్ రికార్డ్ ని బద్దలు కొట్టే దిశగా ప్రయత్నం**



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి:వైసీపీ పార్టీ ముందస్తు ఎన్నికలకు వెళ్లే పరిస్థితి లేదని ..షెడ్యూల్ ప్రకారమే జరుగుతుందని సీఎం జగన్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించి ఎన్నికల ప్రచారాన్ని ముగించాలని యోచిస్తున్నారు. చిత్తూరు నుంచి శ్రీకాకుళం వరకు మొత్తం 450 రోజుల పాటు పాదయాత్ర చేయనున్నారు. ఈ పాదయాత్ర జనవరి 2023లో ప్రారంభమై 2024 మార్చిలో ముగుస్తుంది.కుప్పం నియోజకవర్గం నుంచి లోకేష్ పాదయాత్ర ప్రారంభిస్తారని తెలిసింది. రాబోయే ఎన్నికలే లోకేశ్ ఎజెండా అని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తారన్నారు. అదే సమయంలో తన పాదయాత్రతో వైఎస్ జగన్ నెలకొల్పిన రికార్డులను టార్గెట్ చేశారు. ప్రతిపక్ష నేత హెూదాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం 13 జిల్లాల్లో జగన్ పర్యటించారు. 341 రోజుల్లో 134 నియోజకవర్గాల్లో పాదయాత్ర చేసి రికార్డు సృష్టించారు.

## తైవాన్‌లో తీవ్ర భూకంపం..

### రిక్టర్ స్కేల్‌పై 7.2.. జపాన్ సునామీ హెచ్చరిక!



జపాన్ ప్రజాపాలన ప్రతినిధి: తైవాన్‌లోని ఆగ్నేయ ప్రాంతంలో ఆదివారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 7.2గా నమోదైంది. జపాన్ వాతావరణ సంస్థ, పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం.. సునామీ హెచ్చరికలు జారీ చేశాయి. అయితే, తర్వాతీ అప్‌డేట్స్‌లో భారీగా అలలు ఎగిసి పడే ముప్పేమీ లేదని ప్రకటించాయి.అమెరికా జియాలజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) అంచనా ప్రకారం రిక్టర్ స్కేల్‌పై 6.9గా నమోదైంది. తెలుస్తున్నది. జపాన్ సునామీ హెచ్చరిక జారీ చేసినా.. యూఎస్‌జీఎస్ ప్రాథమికంగా భూకంప తీవ్రత 7.2 నుంచి 6.9కి తగ్గించి వేసింది. భూకంపం ప్రభావంతో జపాన్‌లోని ఒక రైల్వే స్టేషన్‌లో నిలిచి ఉన్న రైలు కుదుపులకు గురైన వీడియోలు ట్విట్టర్‌లో పోస్ట్ అయ్యాయి.ఆదివారం మధ్యాహ్నం 2.44 గంటలకు భూకంపం సంభవించినట్లు రాయిటర్స్ పేర్కొంది. తైతంగ్‌కు ఉత్తరాన 50 కి.మీ. దూరంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం కేంద్రీకృతమైంది. యులి గ్రామంలో ఒక భవనం కుప్పకూలిందని తెలుస్తున్నది. శనివారం రాత్రి తైవాన్‌లో వచ్చిన భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.6 శాతంగా నమోదైంది.కానీ, ఆదివారం భూకంపం శక్తిమంతంగా ఉందని తెలుస్తున్నది. తైవాన్‌కు సమీపంలోని దీవుల్లో సునామీ ముప్పు పొంచి ఉందని జపాన్ వాతావరణ సంస్థ ప్రకటించింది. చైనాలోని ఫుజియాన్, గ్వాంగ్‌డాంగ్, జియాంఘు, షాంఘై కోస్తా తీర ప్రాంతాల్లోనూ భూ ప్రకంపనలు సంభవించాయని చైనా భూకంప నెట్‌వర్క్ కేంద్రం ప్రకటించింది. గతంలో 1999 సెప్టెంబర్‌లో వచ్చిన భూకంప తీవ్రత 7.6 కాగా, నాడు 2,400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.

## చైనాలో ఘోర బస్సు ప్రమాదం ..

**27 మంది మృతి**




బీజింగ్,ప్రజాపాలన ప్రతినిధి: దక్షిణ చైనాలో ఆదివారం ఉదయం ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 27 మంది మరణించగా, మరో 20 మందికి తీవ్రగాయాలైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు దేశంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ఇదేనని అన్నారు. గ్రామీణ గుయిజౌ ప్రావిన్స్‌లోని హైవేపై ఈ ప్రమాదం జరిగిందని చెప్పారు. హైవేపై నుండి బస్సు పల్టీలు కొట్టిందని, ఆ సమయంలో బస్సులో 47 మంది ప్రయాణికులు ఉన్నారని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. మారుమూల గ్రామీణ ప్రాంతమైన గుయిజౌ పర్వతాలతో నిండి ఉండటంతో పాటు ఇక్కడ పేదలు అధికంగా నివసిస్తుంటారు.

## మీ రాజధాని ఏదని మా అమ్మాయిని ఆట పట్టిస్తున్నారు

**ఏపీ రాజధానిపై జస్టిస్ దేవానంద్ ఆసక్తికర వ్యాఖ్యలు**



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధానిపై హైకోర్టు జడ్జి జస్టిస్ దేవానంద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసలు ఏపీకి రాజధాని ఏది అంటూ జరిగిన అనుభవాన్ని వివరించారు. రాష్ట్ర రాజధాని ఇదీ అనే చెప్పుకునే పరిస్థితి ఉందా అని ప్రశ్నించారు. ప్రపంచ రచయితల సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో ఇవాళ అమృతభారతి పుస్తకా విష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దేవానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 75 ఏళ్ల తర్వాత తెలుగు వారి పరిస్థితి ఏమిటని ఆయన అన్నారు. గొప్పగా చెప్పుకోవచ్చుగాని ఏం సాధించామని పునరాలోచన చేసుకోవాలని కోరారు. ఢిల్లీలో చదువుతున్న మా అమ్మాయిని మీ రాజధాని ఏదని ఆటపట్టి స్తున్నారని తెలిపారు. మన పిల్లలు కూడా తలవంచుకునే స్థితిలో ప్రస్తుతం తెలుగుజాతి ఉందని ఆవేదన చెందారు.ప్రతిదానికి కులం, రాజకీయం, స్వార్థం సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయని వెల్లడించారు. ఇలాంటి అవలక్ష ణాలు మార్చాల్సిన బాధ్యత రచయితలదేనని పేర్కొన్నారు. రచయితలు సామాన్యులను చైతన్యపరిచే గొప్ప మేథాశక్తి కలిగినవారని అభివర్ణించారు. పుస్తకావిష్కరణలో మండలి బుద్ధప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం..

**ఏపీకి భారీ వర్షసూచన..**



అమరావతి ప్రజాపాలన ప్రతినిధి: రైతన్నలూ అలెర్ట్. లోతట్టు ప్రాంతాల ప్రజలూ మీరు కూడా జాగ్రత్తగా ఉండండి. ఏపీలో మళ్లీ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో సైక్లోనిక్ సర్క్యులేషన్ ఏర్పడింది. ఇది ఈ నెల 20వ తేదీ నాటికల్లా అల్పపీడనం మారుతుందని వాతావరణ అధ్యయన కేంద్రం వెల్లడించింది. దీని ప్రభావంతో ఈ నెల 18 నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. తూర్పు గోదావరి, విజయనగరం, విశాఖపట్నం, అల్లూరి, శ్రీకాకుళం.. వానలు దంచి కొట్టే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. తీరం వెంబడి భారీ గాలులు వీసే అవకాశం ఉందని హెచ్చరించింది. సముద్ర తీర ప్రాంతాల్లో గంటకు 50 కి.మీ. నుంచి 60 కి.మీ. వేగంతో గాలులు వీసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. చేపల వేటకు ఈనెల 20వ తేదీ నుంచి 22 వరకు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు.

## క్వీన్ ఎలిజిబెత్ 2 అంత్యక్రియల కోసం లండన్ వెళ్లిన భారత రాష్ట్రపతి



లండన్ : క్వీన్ ఎలిజిబెత్ 2 అంత్యక్రియల్లో పాల్గనేందుకు భారత్ తరపున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లండన్ వెళ్లారు. భారత్ ప్రభుత్వం తరపున సంతాపాన్ని తెలియజేయనున్నారు. సెప్టెంబర్ 8న స్కాట్లాండ్‌లోని బాల్మోరల్ క్యాజిల్‌లోని తన వేసవి నివాసంలో క్వీన్ ఎలిజిబెత్ 2 మరణించిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 19 ఉదయం వెస్ట్ మినిస్టర్ అబ్బేలో అంత్యక్రియలు జరగనున్నాయి. మూడు రోజుల యుకె పర్యటనలో భాగంగా సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ అంత్యక్రియల్లో పాల్గననున్నారు. ఆదివారం సాయంత్రం కింగ్ చార్లెస్ -3 బకింగ్‌హామ్ ప్యాలెస్‌లోని ప్రపంచనేతలకు ఆతిథ్యమిచ్చే రిసెప్షన్‌కు కూడా రాష్ట్రపతికి ఆహ్వానం అందింది. భారత్ ప్రభుత్వం తరపున సంతాపాన్ని తెలిపేందుకు రాష్ట్రపతి లండన్ వెళ్లనున్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శా ఈ వారం ప్రారంభంలో ప్రకటించింది.

## భారత రాజ్యాంగం ప్రకారమే విభజన చట్టం : ఎంపీ సుజనా చౌదరి



అమరావతి : భారత రాజ్యాంగమే ప్రకారమే ఏపీలో విభజన చట్టం జరిగిందని పార్లమెంట్ సభ్యుడు సుజనా చౌదరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, శాసనసభకు చట్టాలు చేసే అధికారం ఉందని ఆయన పేర్కొన్నారు. 2014లో 175 మంది ఎమ్మెల్యేలు అమరావతే రాజధానిగా తీర్మానించారని గుర్తు చేశారు. నాడు అన్ని పార్టీలు అమరావతి రాజధానిగా అంగీకరించాయని వెల్లడించారు. సీఎంలు మారినప్పుడల్లా రాజధానిని మార్చడం మంచి పద్ధతి కాదని అన్నారు.

## ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్న ఏపీ సీఎం : విజయవాడ ఎంపీ

అమరావతి : ఏపీ రాజధానిపై హైకోర్టు స్పష్టంగా తీర్పు చెప్పినప్పటికీ ఏపీ సీఎం జగన్ మూడు ప్రాంతాల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నారని విజయవాడ ఎంపీ కేశినేని నాని పేర్కొన్నారు. ఏపీ రాజధానిపై ఏపీ హైకోర్టు మొట్టికాయ వేయడంతో ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిందని అక్కడ కూడా సర్కార్‌కు నిరాశ తప్పదని అన్నారు. అమరావతి రాజధాని కోసం మహాపాదయాత్ర చేస్తున్న రైతులకు ఇవాళ ముస్లిములు నిర్వహించిన సంఘీభావ ర్యాలీలో కేశినాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏపీని అభివృద్ధి చేయడంలో జగన్ విఫలం అవుతుందడడంతో జగన్ మూడు రాజధానులను ప్రస్తావిస్తూ ప్రజలను రెచ్చగొట్టుతున్నారని ఆరోపించారు. అన్ని ప్రాంతాలకు సమదూరం, నీటి వనరు, రవాణా వనరులు ఉన్న అమరావతిని రాజధానిగా చంద్రబాబు ఎంపిక చేశారని నాని వెల్లడించారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294 నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని (Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

## కుల వివక్ష రూపుమాపినప్పుడే అంబేద్కర్ ఆశయ సాధన నెరవేరుతుంది: గూడూరు సీతామహాలక్ష్మీ



విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో ఇప్పటికీ కొనసాగుతున్న కుల వివక్ష రూపుమాపినప్పుడే అంబేద్కర్ ఆశయ సాధన నెరవేరుతుందని ప్రముఖ అభ్యుదయ వాది, బహుజన సమాజ స్థాపన కోసం పోరాడుతున్న వ్యక్తి, స్నేహ క్లబ్ అండ్ చారిటబుల్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. విశాఖ నగరంలోని గోపాలపట్నం పరిధి, బాజీ జంక్షన్లో గల అంబేద్కర్ సామాజిక భవనంలో పెరియార్ 143 వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీతామహాలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాల ప్రజల కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి పెరియార్ రామస్వామి అని కొనియాడారు. పెరియర్ రామస్వామి సమాజం కోసం చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రజా పాలన పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెరియార్ ఆశయ సాధన సంఘం మరియ అభ్యుదయ వాదులు పాల్గొన్నారు.

## భవాని మృతి కి కారణమైన వారిని అరెస్టు చేయాలి: మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి



అమలాపురం( ప్రజా పాలన) :చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి గా నిబద్ధతతో పనిచేస్తూ అధికార వైయస్సార్ పార్టీ నాయకుడు దంగేటి రాంబాబు చేసిన వేధింపుల వలన బలవన్మరణానికి పాల్పడిన ఎస్టీ మహిళా ఉద్యోగిని రొడ్డ భవాని కి న్యాయం చేయాలని ఆమె మృతికి కారకులైన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి డిమాండ్ చేశారుభవాని మృతికి కారకులైన దోషులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టర్ కార్యాలయం వద్ద భవాని న్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 17వ రోజుకు చేరుకున్నాయి ఈ దీక్షలకు మద్దతు పలికి సంఘీభావంగా విచ్చేసిన జగదీశ్వరి మాట్లాడుతూ గిరిజన మహిళకు అన్యాయం జరిగితే 70 రోజులైనా ప్రభుత్వం నిందితులను అరెస్టు చేయకుండా కాపాడే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని అన్నారు దంగేటి రాంబాబు వేధింపులకు గురై మృతి చెందిన భవాని భర్త వాంగ్మూలం ఆధారంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసిన పోలీసులు ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు భవాని గిరిజన మహిళ అనే వివక్షతతో పోలీసులు ప్రభుత్వ యంత్రాంగం నిందితుడు రాంబాబుని కాపాడే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు అధికార పార్టీ నాయకులు దళిత గిరిజన మహిళలను వేధించి చంపడమే మహిళా సంక్షేమమా అని ప్రభుత్వాన్ని విమర్శించారు ఇప్పటికైనా ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించి భవాని మృతి కి కారకులైన దంగేటి రాంబాబు అతని అనుచరులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని భవాని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు భవానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని తెలిపారు అనంతరం రిలే నిరాహారదీక్ష నిర్వహిస్తున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు .ఈ కార్యక్రమంలో భవాని న్యాయ పోరాట కమిటీ అధ్యక్షులు డి బి లోక్ తెలుగుదేశం పార్టీ నాయకులు చిల్లా పురుషోత్తం పోతుల నాగరాజు బత్తుల సాయి పులపర్తి వెంకటేశ్వరరావు ముత్తబత్తుల రమణ బిఎస్పి నాయకులు జిత్తుగ సత్యనారాయణ పెయ్యల ప్రతాప్ కుమార్ మాల మహానాడు నాయకులు గెద్దాడ బుద్ధరాజ్ పాము సత్యనారాయణ విసీకి పార్టీ జిల్లా అధ్యక్షులు బొంతు రమణ పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు దళిత అధ్యక్షులు డేవిడ్ అంబేద్కర్ పౌర హక్కుల సంఘం నాయకులు అమలదాసు బాబురావు గోడ బాలయోగి కాట్రు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి



బాపట్ల జిల్లా ప్రజాపాలన:18. ఇటీవల మరణించిన గుండాల నీలాంబరం సతీమణి శ్రీమతి దగ్గుమల్లి రవికుమారి (రిటైర్డ్ లెక్చరర్) కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులైన దగ్గుమల్లి జోసెఫ్ కెన్నెడీ ,బిళ్ళ స్టాన్లీ , సాల్మన్, విజయ్ డేవిడ్,విమల్, బిళ్ళ ఎడ్విన్, అమ్మేశ్వరరావు, ప్రసాద్, డా " రాజా సిల్వన్, అంకుల్ బాబు,తిమోతీ తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ గ్రామ కమిటీ ఎన్నికలో గందరగోళం

### పార్టీ కార్యాలయంగా మారిన సొసైటీ కార్యాలయం



అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపుడి వైస్సార్సీపీ గ్రామ కమిటీ ఎన్నిక వన్నెచింతలపుడి స్థానిక సొసైటీ కార్యాలయంలో కమిటీ ఎన్నిక నిర్వహించారు.గ్రామ కమిటీ అధ్యక్షుడు పదవికి ముందుగా పలువురు పోటీపడగా చివరిగా పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవిచూసిన పరమట గోపాలరావు, వైస్సార్సీపీ టిక్కెట్ దక్కకపోవడంతో రెబల్ అభ్యర్థి గా నామినేషన్ వేసిన కుంచె సదాశివుడు బరిలో నిలిశారు.వైస్సార్సీపీ నాయకులు తనను బుజాగించి భవిష్యత్ లో తమ తగు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో అప్పట్లో పంచాయతీ నామినేషన్ విత్డ్రా చేసుకున్నారు.అంతవరకు బాగానే ఉంది .అయితే ఆదివారం గ్రామ కమిటీ పదవి నాకు కావాలంటే నాకు కావాలని కాసేపు గందరగోళం నెలకొంది. అయితే కుంచె సదాశివుడు ఎట్టిపరిస్థితుల్లోనూ నాకే కావాలని పట్టుపట్టాడు .అక్కడ నుండి సదాశివుడు వైదొలగడంతో వన్నె చింతలపూడి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పరమట గోపాలరావు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన పత్రికా ద్వారా కుంచె సదా శివుడు మాట్లాడుతూ భవిష్యత్తు లో ఎటువంటి పదవికి అయిన మొదటిగా నాకే ప్రాధాన్యత ఇస్తానని గ్రామ,పెద్దలు వైస్సార్సీపీ నాయకులు సమక్షంలో తెలిపారని,ఇప్పుడు మాత్రం అన్యాయం చేస్తున్నారని ,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎన్నిక పై అమలాపురం వైస్సార్సీపీ మండల అధ్యక్షుడు దృష్టి కి వెళ్లానని,నాకు జరిగిన ఆన్యాయం పూర్తి గా వివరించనని ,మండల అధ్యక్షుడు మీకు కచ్చితంగా న్యాయం చేస్తానని తెలిపారని , మొదటినుండి వైస్సార్సీపీ పార్టీ కోసం కష్టపడ్డానని పదవులు ఉన్నవారికి మళ్ళీ పదవులు ఎలా ఇస్తారని,తమకి న్యాయం జరగనియడల తన భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాని సదా శివుడు తెలిపారు..ఇదిలా ఉంటె సొసైటీ కార్యాలయంలో పార్టీ మీటింగ్ ఎలా నిర్వహిస్తారని,ఇది సొసైటీ కార్యాలయమా, పార్టీ కార్యాలయం అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు దీనిపై సొసైటీ కార్యదర్శి సమాధానం చెప్పాలని గ్రామస్తులు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు గంటా నాగేశ్వరరావుకు ఘనంగా సన్మానం



చేబ్రోలు, ప్రజాపాలన ప్రతినిధి: ఇటివల జిల్లా స్థాయులో ఉత్తమ ఉపాధ్యాయులు ఎన్నిక కాబడిన చీల్లిపాలెం ఉపాధ్యాయులు శ్రీ గంటా నాగేశ్వరరావు కు ఉపాద్యాయులు, విద్యార్ధులు ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ప్రసగించిన ఎపిటిఎఫ్ (1938)జిల్లా ప్రదాన కార్యదర్శి మేకల సుబ్బారావు మాట్లాడుతూ శ్రీ గంటా నాగేశ్వరరావు గారు ఉపాధ్యాయ జీవితంలోనే కాకుండ,నిజజీవితంలో ఉత్తమ వ్యక్తి, ఉత్తమ భర్త,ఉత్తమ తండ్రి అని కొనియాడారు. తన పిల్లలును ఇద్దరి ని ప్రముఖ ఐ.ఐ.టి సంస్థ లో చదివించడానికి ఎంత కష్టం పడ్డారో వివరించారు. అదే విదంగా తన వద్ద చదువుకునే వందాలాది మంది విద్యార్థులు లకు కూడ అదేస్థాయులో పాటుపడ్డారు. గత ఇరవై సంవత్సరాల నుండి మన పరిచయం అని ఎక్కడ కూడ ఎలాంటి విమర్శలు లేకుండ పనిచేసారు అని కొనియాడారు. జిల్లా నాయుకులు శ్రీ గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ గంటా నాగేశ్వరరావు మంచి క్రమశిక్షణ, అంకితభావం, నిరంతరం విద్యార్డులల అభ్యున్నతికి కృషి చేస్తున్న, మాస్టర్ కి జిల్లా స్థాయులో అవార్డ రావడం ఉపాద్యయ వర్గానికి గర్వకారణం అన్నారుజిల్లా ఉపాధ్యక్షుడు శ్రీ పి.రమేష్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్డులు అభ్యున్నతికే కాకుండ ,తన కుమారులను కూడ విద్యాపరంగా అభివృద్ధి లోకి తీసుకోస్తున్న శ్రీ గంటా నాగేశ్వరరావు దంపతులను అభినందించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపుకార్యదర్శి మోపిదేవి శివనాగేశ్వ రావు వివిధ సంఘాల నాయుకులు బందువులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం షాక్

విజయవాడ, సెప్టెంబర్ 18:సీఎం జగన్ మోహన్ రెడ్డి ఏంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారు. పాలన సౌలభ్యం కోసమంటూ ఈ ఒరవడికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారు. ప్రస్తుతం ఏపీలో వాలంటీర్ల ద్వారానే.. అన్ని పనులు కొనసాగుతున్నాయి. 50 ఇళ్లకు ఒక వాలంటీర్ ను నియమించడంతో.. ఏం జరిగినా వారి కనుసన్నలోనే సాగుతోంది. అయితే కొందరు వైసీపీ నేతలు వాలంటీర్లపై విమర్శలు చేస్తున్నా.. వచ్చే ఎన్నికలకు వారే ఉపయోగపడతారనే అంచనాలోనే కొందరు నేతలు ఉన్నారు. ఈ నేపథ్యంలో సర్కార్ కు షాక్ ఇచ్చింది ఎన్నికల సంఘం.. చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ ఎం.కె. మీనా కీలక ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల కార్యక్రమాలకు వాలంటీర్లను దూరంగా ఉంచాలి అని స్పష్టం చేశారు. దీనిపై జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులకు ఎం.కె. మీనా ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికే ఎవరైనా అలాంటి పనులు అప్పగిస్తే పక్కన పెట్టాలని సూచించారు. ఏపీ పాలనా వ్యవస్థలో వాలంటీర్లు కీలకంగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఎన్నికల కమిషన్.. ఏపీ ప్రభుత్వానికి కీలక ఆదేశాలు ఇచ్చింది. వాలంటీర్‌లు ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా చూడాలని స్పష్టం చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశాలు జారీ చేశారు. ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం చేసే ప్రక్రియలో వాలంటీర్లను భాగస్వాములు చేయొద్దని ఉత్వర్వుల్లో పేర్కొన్నారు. ఎన్నికలకు సంబధించిన ఏ ప్రక్రియలోనూ వారికి విధులు అప్పగించవద్దని కలెక్టర్లకు ఎన్నికల కమిషన్ సూచించింది. గ్రామ, వార్డు సచివాలయాల వాలంటీర్లను ఎన్నికలకు సంబంధించి.. అన్ని రకాల విధుల నుంచి దూరంగా ఉంచాలని స్పష్టం చేసింది. ముఖ్యంగా ఏ అభ్యర్థి తరపున వాలంటీర్లు పోలింగ్ ఏజెంట్లుగా ఉండకూడదని తెలిపింది. ప్రభుత్వ వేతనం తీసుకుంటున్నందున వారిని భాగస్వాములను చేయవద్దని ఆదేశాలు జారీ చేసింది.అలాగే ఓటర్ స్లిప్పుల పంపిణీ, పోలింగ్ ఏర్పాట్లు, పోలింగ్ విధులు, ఓటర్ల నమోదు, తొలగింపు, చేర్పులు, ఓటర్ల జాబితా ప్రచురణ, పోలింగ్ కేంద్రాల ఎంపిక, ఓట్ల లెక్కింపు వంటి పనుల్లో వాలంటీర్లు పాల్గొనరాదని ఎన్నికల సంఘం సూచించింది. అటు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు కూడా వాలంటీర్లకు ఎలాంటి విధులు అప్పగించరాదని ఆదేశించింది.ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో సమావేశం సందర్భంగా ముఖేష్ కుమార్ మీనా ఈ ఆదేశాలు జారీ చేశారు. గ్రామ, వార్డు వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గతంలో కూడా ఇదే తరహా ఆదేశాలు జారీ చేసింది ఎన్నికల కమిషన్..రాష్ట్ర ఎన్నికల సంఘం నియమాల ప్రకారం?గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లను ఎలక్షన్స్‌కు సంబంధించిన అన్ని రకాల విధుల నుంచి దూరంగా ఉండాలి ఏ అభ్యర్థి తరపున కూడా వాలంటీర్స్ పోలింగ్ ఏజెంట్లుగా ఉండకూడదు ఓటర్ల నమోదు, తొలగింపు, చేర్పులు, మార్పులు, ఓటర్ల జాబితా ప్రచురణ చేయకూడదు పోలింగ్ కేంద్రాల ఎంపిక, ఓట్ల లెక్కింపు వంటి పనుల్లో వాలంటీర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్గొనకూడదు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు వాడలంటీర్లకు ఎన్నికలకు సంబంధించి ఎలాంటి విధులూ అప్పగించరాదుఓటర్ల జాబితా ప్రచురణ, పోలింగ్ కేంద్రాల ఎంపిక, ఓట్ల లెక్కింపు వంటి పనుల్లో వాలంటీర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్గొనకూడదురిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు వాలంటీర్లకు ఎన్నికలకు సంబంధించి ఎలాంటి విధులూ అప్పగించరాదు.

## మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసరి జన్మదిన వేడుకలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 18: మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరి పుట్టినరోజును పురస్కరించుకొని గుడివాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం వి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో హాస్పిటల్లో ని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మచిలీపట్నం పార్లమెంట్ చరిత్రలో నిలిచిపోయేలా వల్లభనేని బాలసౌరి అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేస్తున్నారని నారాయణ రెడ్డి కొనియాడారు. ప్రధానంగా కేంద్ర మంత్రులతో మాట్లాడి గుడివాడ నియోజకవర్గంలో అనేక అపరిస్కృత సమస్యల పరిష్కారానికి ఎంపీగ బాల సౌరి చేసిన కృషిని గుడివాడ ప్రజలు ఎన్నటికీ మరవరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పటల్ సూపర్డెంట్ ఇందిరా దేవి, వైఎస్ఆర్సిపి నాయకులు చిన్న నారాయణరెడ్డి, షేక్ బాజీ, పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి అదృశ్యం

వినుకొండ సెప్టెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న తాళ్లూరి మణికంఠ ఆగష్టు 29 కనిపించడం లేదంటూ వినుకొండ మండలం లోని విఠంరాజుపల్లి గ్రామనికి చెందిన తాళ్లూరి ఏడుకొండలు శనివారం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు యస్ ఐ చిన్నకేశవులు తెలిపారు.

## గుడివాడ పట్టణం ఎన్జీవోస్ కాలనీలో చివరి దశకు వైదిక స్మార్త పురోహిత సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 20: భావన నిర్మాణం పూర్తి కావడానికి సహకరించిన సహకరించిన ఎమ్మెల్యే కొడాలి నాని మరియు పట్టణ పెద్దలకు పురోహిత సంఘ అధ్యక్షుడు భైరవభట్ల విజయకుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.గుడివాడ బస్టాండ్ వద్ద గల పట్టణ వైదిక స్మార్త పురోహిత సంఘ కార్యాలయంలో సంఘ అధ్యక్షులు భైరవబోట్ల విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. గుడివాడ పట్టణంలో పురోహిత సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులు 90 శాతానికి పైగా పూర్తి అయినట్లు ఆయన తెలియచేశారు. వ్యయ ప్రయాసలతో కూడుకున్న భవన నిర్మాణం పూర్తి కావడానికి తమకు అన్ని విధాల సహకరించిన ఎమ్మెల్యే కొడాలి నాని , రాష్ట్ర వైసిపి నాయకులు దుక్కిపాటి శశిభూషణ్ , పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, సీనియర్ నాయకులు మండలి హనుమంతరావులకు వైదిక స్మార్త పురోహిత సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని భైరవపట్ల విజయ్ కుమార్ అన్నారు. భావన నిర్మాణం పూర్తయిన తర్వాత పురోహిత కార్యక్రమాల నిర్వహణ మాత్రమే కాకుండా, పేద ,మధ్యతరగతి వర్గాలకు శుభ కార్యక్రమాలు చేసుకునేందుకు కూడా భవనాన్ని అందుబాటులో ఉంచుతామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో వైదిక స్మార్త పురోహిత సంఘం సెక్రటరీ బుర్ర సుబ్రహ్మణ్యం, కోశాధికారి పెద్దిబట్ల శేషాచల శర్మ, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో దొంగ తనాలు అరికట్టేందుకు లాక్ హౌస్ మానిటరింగ్ సిస్టం అమలు: ఎస్పీ వకుల్ జిందాల్



బాపట్ల జిల్లా ప్రజా పాలన సెప్టెంబర్.18:ఇంటి యజమాని దూర ప్రాంతాలకు వెళ్తున్న సమయంలో స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఉచితంగా నిఘా కెమెరాలు ఏర్పాటు చేసి, కంట్రోల్ రూం ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తారని చెప్పారు.ఒకవేళ ఇంట్లోకి ఎవరైనా దొంగ చొరబడితే వెంటనే కంట్రోల్ రూం, యజమాని ఫోన్ కు సమాచారం అందుతుందని, తక్షణమే దొంగను పట్టుకునే అవకాశం ఉంటుందని ఎస్పీ అందరికీ తెలియజేయడం జరిగింది.

## ఆప్ ప్రజాదరణను చూసి బిజెపికి మింగుడుపడటం లేదు : కేజ్రీవాల్



గాంధీనగర్ : గుజరాత్‌లో ఓటమి భయంతో బిజెపి .. ఆప్‌ను అణచివేసేందుకు యత్నిస్తోందని ఆప్ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించిన ఆమ్ ఆద్మీ పార్టీ మొదటి జాతీయ సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ.. ఆప్‌ను అణచివేసేందుకు బిజెపి రెండవ దశ ఆపరేషన్ కమలం ప్రారంభించిందని.. దాని ఫలితమే ఆప్‌పై అవినీతి ఆరోపణలని దుయ్యబట్టారు. పంజాబ్, ఢిల్లీల్లో ఆపరేషన్ కమలం విఫలమైందని, దీంతో ఇప్పుడు సరికొత్త ప్రయత్నాలను ప్రారంభించిందన్నారు. గుజరాత్‌లో ఆప్‌కు పెరుగుతున్న ప్రజాదరణను చూసి బిజెపికి మింగుడు పడటం లేదని ఎద్దేవా చేశారు. బిజెపి ఎంతగా భయపడుతుందంటే.. ప్రధాని సలహాదారు హిరేన్ జోషి గుజరాత్‌లో ఆప్ పార్టీకిమీడియా కవరేజ్ ఇవ్వవద్దని పలు టివి ఛానెళ్ల యజమానులను, ఎడిటర్లను హెచ్చరించారని అన్నారు. తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని వారిని బెదిరించారని అన్నారు. ఇకనైనా ఇలాంటి చర్యలను నిలిపివేయాలని ప్రధాని, హిరేన్ జోషిలకు సూచించారు. .. టివి ఛానెళ్ల ఎడిటర్లు హీరేన్ జోషి స్క్రీన్ షాట్‌లని మీడియాలో పోస్ట్ చేస్తే.. ప్రధాని, జోషిల ముఖాలను దేశానికి చూపించలేరని ఎద్దేవా చేశారు. గుజరాత్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తీరతామని ధీమా వ్యక్తం చేశారు.

## వైసిపి కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు: సెప్టెంబర్18( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు మండలం ములుకుదురు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త దాసరి అనిల్ ను ఎమ్మెల్యే కిలారి పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్య రీత్యా దాసరి అనిల్ స్థానిక ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కిలారి రోశయ్య ఆదివారం ఆ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి అనిల్ పరామర్శించి వైద్యులను అనిల్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనిల్ కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చి మెరుగైన వైద్యం చేయించేందుకు ఆయన హామీ ఇచ్చారు.

## బీసీ హాస్టల్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు: సెప్టెంబర్18( ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు పట్టణం రెండవ వార్డులో ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని ఆదివారం ఎమ్మెల్యే కిలారి ఆ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి తనిఖీ చేశారు. వసతి గృహ నీ పరిశీలించి మౌలిక వసతులు విద్యార్థులకు అందుతున్న మెనూ కావలసిన సదుపాయాలు తదితర వాటిపై వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు. బిసి విద్యార్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి అందిస్తున్న విద్యా సౌకర్యాలు హాస్టల్ వసతులపై ఆయన మాట్లాడారు. విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి చేస్తున్న అనేక పథకాలను వివరించారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారి యోగక్షేమాలు తదితర వాటిపై వాటిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యువ నాయకులు కొండేటి వికాస్ పుట్టిన రోజు వేడుకలు



అయినవిల్లి:సెప్టెంబర్ 18 ప్రజాపాలన ప్రతినిధి: పి.గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు . కొండేటి చిట్టిబాబు తనయులు మరియు యువ నాయకులు కొండేటి వికాస్ పుట్టిన రోజు వేడుకలను అయినవిల్లి మండల విలస గ్రామంలో ఉన్న లెపర్స్ హాస్పిటల్ నందు ఈ రోజు ఉదయం 11 గంటల సమయంలో రోగుల మధ్యలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు బొంతు రాజేంద్రప్రసాద్. ఆధ్వర్యంలో బర్త్ డే కేక్ ను కట్ చేసి వికాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. తదుపరి పేషెంట్స్ కి బ్రెడ్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో అయినవిల్లి మండల పి. గన్నవరం నియోజకవర్గం వైయస్సార్ సిపీ నాయకులు, సొసైటీ చైర్మన్ మట్టపర్తి రామారావు , మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షులు వారా జయ సావిత్రి నరసింహ, మండల సమాఖ్య ఎంపిటిసి అధ్యక్షులు యడ్ల కిరణ్ బాబు, కార్యదర్శి పచ్చిమాల సుబ్బారావు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పెట్టా జగన్ , పులిదిండి ప్రభాకర్, రాష్ట్ర పార్టీ నాయకులు గుత్తుల నాగబాబు, వేటుకురి సుబ్బరాజు,జోషికుమార్, కమిడి వెంకటేశ్వరరావు, సహదేవ్ , గిరి , జిత్తుక రాంబాబు,బడుగు దుర్గాదేవి రాజీవ్,కుసుమ రమణ, మరియు అయినవిల్లి మండలం వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాడు-నేడు తో విద్యా వ్యవస్థలో మహాయజ్ఞం




రెంటపాళ్ళ( సత్తెనపల్లి) :ప్రజాపాలన: పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో నాడు-నేడుతో మహాయజ్ఞానికి శ్రీకారం చుట్టారని లిరాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబులి అన్నారు. ఆదివారం రెంటపాళ్ల గ్రామంలో రూ.1 కోటి 20 లక్షలతో నిర్మించనున్న 12 అదనపు తరగతి గదుల నిర్మాణానికి ,ఎస్సీ కాలనీలో రూ.60 లక్షలతో నిర్మించునున్న కమ్యూనిటీ భవనానికి భూమి పూజ చేశారు. శిలాఫలకం ఆవిష్కరించారు. ఎస్సీకాలనిలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన ,రుచికరమైన, పోషకాహారాన్ని అందించేందుకు జగనన్న గోరుముద్ద పథకంతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ కాలనీల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు మంజూరు చేస్తుందని వివరించారు. సమిష్టి కృషితో నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు అభివృద్ధికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, యాలవర్తిపాటి ఈస, స్థానిక నాయకులు కొర్లకుంట వెంకటేశ్వర్లు, నాగమల్లి,ఎంపిడిఓ సత్యనారాయణ, ఎంఇఓ శ్రీనివాసరావు, పీఆర్ ఏఈ శివయ్య, కార్యకర్తలు ఉన్నారు.

## ఎంపీ చింతా అనూరాధని మర్యాదపూర్వకంగా కలిసిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు



అమలాపురం( ప్రజా పాలన) :చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు అల్లవరం మండలంమొగళ్లమూరు క్యాంపు కార్యాలయంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ ని,మర్యాదపూర్వకంగా కలిశారు. వారి సమస్యలపై ఎంపీ అనురాధ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని మారుమూల ప్రాంతాల్లోని నిరుపేదలకు ఆర్థిక వనరులను అందుబాటులోకి తీసుకురావాలనే సదుద్దేశంతో 1976, ఆర్ఆర్బీ చట్టంతో కేంద్ర ప్రభుత్వం 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం, కమర్షియల్ బ్యాంకు 35 శాతం వాటాతో రీజనల్ రూరల్ బ్యాంకుల స్థాపన జరిగిందనీ, దేశంలో 1987 లో 196 ఆర్ఆర్బీలు ఉండగా, 2005 నుండి దశల వారీగా వాటిని వేరే బ్యాంకులతో కలుపుతూ తగ్గించే ప్రయత్నం జరుగుతుందని, ప్రస్తుతం 43 ఆర్ఆర్బీలు మాత్రమే ఉన్నాయని, 2015/16 నుండి ఆర్ఆర్బీల ప్రైవేటీకరణ దిశగా వాటాను మార్కెట్లో అమ్ముకునేలా చట్టాన్ని తెచ్చారని, ఆ చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రస్తుతం 34,359 కోట్ల రూపాయల లాభాలలో ఉన్నాయని, గత ఆర్థిక సంవత్సరంలో 3219 కోట్ల రూపాయల లాభాలను ఆర్ఆర్బీలు అర్జించాయని, ఎక్కడైనా నష్టాల్లో కొన్ని ఆర్ఆర్బీలు ఉన్నప్పటికీ అది వ్యవసాయానికి పేద రైతులకు అండగా రుణాలు ఇచ్చినప్పుడు, ప్రకృతి విపత్తుల వల్ల మరియు రాజకీయ రుణ మాఫీల వల్ల మాత్రమేనని, దేశంలోని మారుమూల ప్రాంతాల్లోని నిరుపేదలకు, రైతులకు, సామాన్యులకు ఆర్థిక వనరులు అందేలా కృషి చేస్తున్న ఆర్ఆర్బీలను ప్రవేటీకరణ పేరుతో నిర్వీర్యం చేసే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ %ూ×=దీజూ% (అఖిల భారత రూరల్ బ్యాంకుల ఉద్యోగస్తుల సంఘం) చేపట్టనున్న ఆందోళనకు ఎంపీ అనూరాధ మద్దతు కోరుతూ సమస్యను సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని అలాగే పార్లమెంట్ లో ప్రస్తావించాలని కోరారు. దానికి ఎంపీ చింతా అనూరాధ సానుకూలంగా స్పందించడం జరిగింది. అలానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టి కి తీసుకువెళ్తానని ఆమె తెలిపారు.

## శ్రీగోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్నవితరణ



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి :శ్రీగోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీబాబు ఆధ్వర్యంలో ఆదివారం వాంబే కాలనీ మాతృదేవోభవ వృద్ధుల ఆశ్రమం నందు కమిటీ సభ్యులు లాస్య శ్రీ చేతులమీదుగా అన్నవితరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ వెంటేశ్వరస్వామి వారి ఆశీస్సులతో, దాతల సహకారంతో గత యా కాలం నుండి నిర్విరామంగా కొన్ని వేలమందికి పైగా పేదలకు, బాలలకు, వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, పేర్కొన్నారు. దాత వాకా అఖిల సహకారంతో పేదలకు అన్నవితరణ కార్యక్రమం చేశామని, పేదలకు పరోపకారం చేసే దాతలు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు, పరిశే శ్రీనివాసరావు, దుస్సా శ్రీనివాసరావు, పబ్బతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాసరావు, దత్తి జ్యోతి, ఏనుగుల వెంకట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు ఆటంకంలేకుండా డ్రైన్ల ప్రక్షాళన




భీమవరం, సెప్టెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) :వరిసాగుకు ఆటంకం లేకుండా నియోజకవర్గంలోని మేజర్, మైనరు డ్రైన్లను పూర్తిగా ప్రక్షాళనచేస్తున్నామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో డ్రైనేజీశాఖ అధికారులతో సమీక్షించారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ పంట కాలువలు, డ్రైన్ల ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రతిఏటా నిర్వహిస్తున్నామని తెలిపారు. వర్షాలు ఎక్కువగా కురిసిన నేపథ్యంలో పంటచేలలో ముంపునీరు నిలవలేకుండా ఎప్పటికప్పుడు బయటకు తోడేందుకు వీలుగా డ్రైన్లను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో డ్రైన్ల శాఖ డిఈ సుబ్రహ్మణ్యేశ్వరరావు, జేఈ దుర్గారావులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలి



భీమవరం, సెప్టెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గ తెలుగురైతు విభాగ అధ్యక్షుడు పాల శ్రీరామదాస్ అధ్యక్షతన పట్టణ టిడిపి కన్వీనర్ వేంద్ర శ్రీనివాస్ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ తెలుగురైతు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి హాజరైన జిల్లా తెలుగురైతు ప్రధానకార్యదర్శి తమ్మినీడి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, గోదావరి వరదలకు ఉభయగోదావరి జిల్లాల్లోని అనేక గ్రామాలలో వ్యవసాయ, పంటభూములు పూర్తిగా దెబ్బతిన్నాయని వర్షాలవల్ల పంటలకు జరిగిన నష్టానికి ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గోదావరి వరదముంపు ప్రాంతాలలో పశువులకు పశుగ్రాసం లేకపోవడంచే భీమవరం నియోజకవర్గంనుండి పశువులకు పశుగ్రాసం, ఎండుగడ్డి అందజేశామని వరదముంపు పరిసర గ్రామాలలోని రైతులకు, ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీచేసి ఆదుకున్నామని తెలిపారు. పాలా శ్రీరామదాస్ మాట్లాడుతూ వైసిపి నిరంకుశ ప్రజావ్యతిరేక విధానాలపై సంక్షోభంలో ఉన్న రైతులకు అండగా తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టనున్నామని తెలిపారు. ఈసమావేశంలో టిడిపి నాయకులు గూడూరు గాంధీ, బొక్కా రంగారావు, చేల్లబోయిన గోవింద్, విజ్జురోతి త్రిమూర్తులు, మరపట్ల శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులై రాని వారు ఉంటే సంప్రదించండి: ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



నందిగామ సెప్టెంబర్ 18 ప్రజాపాలన ప్రతినిధి మం డల పరిధిలో చందాపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మె ల్యే మొండితోక జగన్మోహన్ రావు ఇంటింటికి తిరుగు తూ ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకు న్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయో లేదో అని ఆరా తీశారు ఒకవేళ ఎవరైనా అర్హులయిండి సంక్షేమ పథకాలు అందని యెడల సచివాయంలో అప్లై చేసి వెంటనే ఆ పథకాలు సంబంధించి వాటిని అందుకోవాలని ఆయ న సూచించారుఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లే కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలతో ప్రజలకు ల బ్ధి చేకురుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమే అన్నారు , టిడిపి హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దోపిడీ చేసేవారని విమర్శించారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ చిరుమామిళ్ల చందనాకిరణ్, ఎంపీపీ సుందరమ్మ ,జడ్పీటీసీ గాదెల బాబు, సీనియ ర్ నాయకులు కోవెలమూడి వెంకటనారాయణ, శివ నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## మనం గెలవాలంటే

"మన సంస్థలను మనమే నిర్మించుకోవాలి "

బహుజన రాజ్యాధికార స్థాపనకు ప్రజాపాలన పేపర్ ని నియోజకవర్గాల వారీగా కనీసం 10 పేపర్లు అంతకంటే ఎక్కువ పేపర్లు ఆయా నియోజకవర్గాల్లో వెళ్ళేటట్టుగా నాయకులు బాధ్యత తీసుకునేటట్టుగా చేయవలెను.

బాధ్యత తీసుకునే వారికి వారి ద్వారా వచ్చిన అడ్వర్టైజ్మెంట్స్ లో 60 శాతం వారికి ఇవ్వబడును.

ఈ దిగువన తెలిపిన నాయకులు బాధ్యత తీసుకుంటున్నారు..

మిగిలిన వారు కూడా బాధ్యత తీసుకోగలిగితే మన వాయిస్ వెళ్లి గెలవడానికి సహాయకారిగా ఉంటుంది.

**Sivabhagyarao Bahujan IRS-vrs**
Chairman
**Prajapalana**

Jai puley Jai Bheem Jai bharath

ఈ దిగువ తెలిపిన పార్స్ సభ్యులకు ప్రజాపాలన పేపరు పంపబడును

| S.NO | NAME | DESIGNATION | PLACE |
|---|---|---|---|
| 1 | DR. Guduru Seethamahalaxmi | CWC MEMBER, AP State Incharge PARS | Vizag |
| 2 | Gunji Narasimharao | CWC MEMBER, PARS | Nellor |
| 3 | Dr. P.Paramasivan | State Vice President, Tirupathi & Chittoor PARS | Tirupathi |
| 4 | Nammi Apparao | PARS AP State Co-ordinator | Vijayawada |
| 5 | A. Balaram | AP State Co-ordinator, PARS | Pileru |
| 6 | K.Vara Prasad | AP State Secretary, Retd Teachers Vibhagamu, PARS | Bapatla |
| 7 | S.Tirupal | AP State Secretry,NGO Vibhagamu Ananthapur & Hindupur PARS | Ananthapur |
| 8 | Dasari Shyam Living Stone | Vice President, Retired Teachers Vibhagamu PARS | Bapatla |
| 9 | Kagita Achyut Puley | AP State Secretary Eluru, Machilipatnam PARS | Eluru |
| 10 | Repudi Doraka Vani | State Secretary,Humanrights Vibhagamu, Guntur &Narsaraopeta PARS | Guntur |
| 11 | Jada Vijay Kumar | Parliament President, Retd Employees Vibhagamu, PARS | Ongole |
| 12 | Mundlapati Pichiah | President,Badvel Assembly PARS | Badvel |
| 13 | P.Prakasham | Branch Manager,Sneha MACS Ponnur | Ponnur |
| 14 | Sudheer | Reporter | Narasaraopeta |
| 15 | Ratna Raju | Reporter | Nandigama |
| 16 | A.Punnarao | CEO, SNEHA MACS | Vizag |
| 17 | Ch. Chiranjeevi | Sneha Club, Ex Governor | Vizag |
| 18 | Katikala Ravi Kumar | AP State Co-ordinator, PARS | Guntur |
| 19 | P.Anand | Accounts Assistant Officer, AP Genco | Nellor |
| 20 | Kakani Prasada Rao | Assembly President, PARS | Penamalur |
| 21 | Loda Apparao | Assembly President, PARS | Rajamundry Rural |
| 22 | Stalin Babu | Assembly President, PARS | Prattipadu |
| 23 | Jakkala Krupa kumar | Presidnent of Minority section | Prodduturu |
| 24 | Kamalapuram Kiran | President of Ex.Service Man section | Jammalamadugu |
| 25 | Kommalapati Anjaneyulu | President of Building Construction Union | Kamalapuram |
| 26 | Gollapalli bhaskar | President of Education Vibhagamu | Kadapa Dist |
| 27 | Suneetha | President of Women's Vibhagamu | Pileru |
| 28 | Gangadhar rao Nukasani | PARS | Ongole |
| 29 | Nagendra Nayak | State Secretary of Engineering Vibhagamu | Kadapa |
| 30 | Bima Mahesh | Reporter | Amalapuram |
| 31 | Sri Savarala Ganesh | President of the Unorganized Labor Union | Division Chodavaram |
| 32 | P.Siddartha Ambedkar | Coordinating committee of Youth Associastions | Malkapuram |
| 33 | Ravada Satyanarayana | President of Unorganized sector workers union, | Nathavaram |
| 34 | D.Siva | Blood donors vibhagamu working President | Thagarapuvalasa |
| 35 | Sri Uppina Valasa Rao | President of youth organization | Srihari puram |
| 36 | Ghanta Rajkumar | Narasapur Parla ment NGO విభాగపు అధ్యక్షుడు | Bhimavaram |

Please contact this No:8886022523 Krishna veni , Appajee 9000621111
(Prajapalana Telugu Daily)

ప్రజాపాలన


సంపాదకీయం

సోమవారం 19, సెప్టెంబరు 2022

## క్షీణిస్తున్న వలస కార్మికుల హక్కులు

అత్యధిక మంది వలస కార్మికులు వ్యవసాయం, పరిశ్రమలు, నిర్మాణ రంగాలలో కనిపిస్తారు. దేశ స్థూల జాతీయ ఉత్పత్తిలో 10 శాతం వలస కార్మికుల శ్రమ నుండే వస్తోంది.అయితే, వలస కార్మికులు ఎంతమంది వున్నారు? వారు ఏ రంగంలో పని చేస్తున్నారు? ఎక్కడ నుండి ఎక్కడకు వెళ్తున్నారు? తెలుసుకునే వ్యవస్థ లేదు. పర్మినెంట్ వర్కర్ల కంటే ఏడు రెట్లు అధికంగా వలస కార్మికులు వున్నట్లు జాతీయ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ గణాంకాలు తెలియజేస్తున్నాయి. దుర్బలమైన, ప్రమాదకరమైన, ఎటువంటి భద్రత లేని పరిస్థితులు ఈ రంగంలో నెలకొన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం 45 కోట్ల 60 లక్షల మంది వలస కార్మికులు ఉన్నారు. వీరిలో 41 శాతం మంది తమంతట తాముగా వలస కార్మికులుగా మారలేదు. తమ ప్రాంతాలలో నెలకొన్న నిరుద్యోగం వలస వెళ్ళాల్సిన పరిస్థితికి నెట్టింది. వీరి జనాభా లెక్కలు సరిగా వుండవు. వాటి మీద ఆధారపడలేం. ఐక్యరాజ్యసమితిలో భాగంగా ఉన్న విద్య, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ 2013లో దేశంలో అంతర్గతంగా తిరిగే వలస కార్మికులు కోటిన్నర నుండి 10 కోట్ల మంది ఉన్నట్లు అంచనా వేసింది. ఏరకంగా చూసినా భారతదేశంలో వలస కార్మికులు అసంఘటిత రంగంలో అత్యధికంగా ఉన్నట్లు తేలుతుంది. అందుకని వీరి పట్ల అధిక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉంది.ముఖ్యంగా పేదరికం, దుర్బలత, అభద్రత, ఉద్యోగంలో పెట్టుకునే పద్ధతికి... ఈ కార్మికుల సామాజిక స్థాయికి మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవాలి. ఈ కారణంగా వీరు ప్రమాదకరమైన, అతి తక్కువ వేతనాలున్న పనులను చేయాల్సి వస్తోంది. కుల, లింగ వివక్షలను ఎదుర్కొంటున్నారు. కీలక రంగాలైన వ్యవసాయం, పరిశ్రమలు, నిర్మాణ రంగాల కార్యకలాపాలు వీరు లేనిదే నడవవు. కానీ వీరి కనీస భద్రత, న్యాయమైన వేతనాలను పట్టించుకునే దిక్కులేదు. వలస కార్మికులకు వర్తించే ప్రస్తుత చట్టాలు లేబర్ కోడ్లలో భాగం కానున్నాయి. లేబర్ కోడ్‌లు అమలులోకి వచ్చే లోపు 'అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం-1979, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల (పని మరియు సర్వీసు కండిషన్ల క్రమబద్ధీకరణ) చట్టం-1996, అసంఘటిత కార్మికుల సామాజిక భద్రతా చట్టం-2008 అమలులో వుంటాయి.కోవిడ్ సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న విషాదకర పరిస్థితులను, ఆరోగ్య-సామాజిక భద్రతా వైఫల్యాలను గమనించిన అత్యున్నత న్యాయస్థానం తనంత తానుగా వీరి తరపున కేసు తీసుకొని అనేక నిర్ధారణలకు వచ్చింది. అయితే ఈలోగా వలస కార్మికుల చట్టం-1997ను ప్రభుత్వం రద్దు చేసినప్పటికీ, ప్రభుత్వానికి అనేక ఆదేశాలను, సిఫార్సులను పంపింది.అత్యున్నత న్యాయస్థానం 2020 మే 28న, 2020 జూన్ 9న ఇచ్చిన తీర్పుల ద్వారా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యాలను, లోపాలను ఎత్తిచూపింది. ఈ కార్మికుల సంక్షేమాన్ని మెరుగుపర్చటానికి అనేక ఆదేశాలు ఇచ్చింది. కాని ఇవి ప్రధానంగా వలస కార్మికులకు ఉన్న పథకాలు, విధానాలకు పరిమితమైనవి. స్వస్థలాలకు తిరిగి వెళ్ళిన కార్మికుల సంఖ్యను గుర్తించమన్నది. 2020, జులై 31న ఇచ్చిన ఆదేశాలలో మాత్రం పైన పేర్కొన్న కార్మిక చట్టాల అమలు వివరాలను కూడా అన్ని ప్రభుత్వాలు తనకు సమర్పించమని చెప్పింది.కేంద్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించిన సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వాలు వలస కార్మికులకు ఉపశమనం కలిగించాయి. తమ ఖర్చుతో రైళ్ళు, బస్సులను నడిపించాయి. తాను ఇచ్చిన ఆదేశాల అనంతరం...రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు సమర్పించిన సమాచారంలో...వాస్తవాలను, గణాంకాలను పేర్కొనలేదని సుప్రీంకోర్టు గుర్తించింది. అందుకని చట్టాల అమలులో భాగంగా వలస కార్మికులను పెట్టుకునే సంస్థలను రిజిస్టర్ చేయాలని, లైసెన్సులను జారీ చేయాలని ప్రభుత్వాలను ఆదేశించింది.'వలస కార్మికుల కష్టాలు-సమస్యలు' లో భాగంగా అసంఘటిత కార్మికుల రిజిస్ట్రేషన్ స్థితిపై ప్రమాణ పత్రాన్ని దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు (2021 మే 24న) ఆదేశించింది. అంతకు ముందు కేంద్ర ప్రభుత్వం స్పందించిన తీరుపై సుప్రీంకోర్టు సంతృప్తి చెందకపోవటంతో ఈ ఆదేశాలు ఇచ్చింది. దీనితో కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో 2021 ఆగస్టు 26న రూ.704 కోట్ల ఖర్చుతో వలస కార్మికులతో సహా అసంఘటిత కార్మికుల రిజిస్ట్రేషన్‌కు 'ఈ-శ్రమ' వ్యవస్థను ప్రవేశపెట్టింది. 2021 డిసెంబర్ ఆఖరు లోగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత కార్మికులు/ వలస కార్మికుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది.'ఈ-శ్రమ' రిజిస్ట్రేషన్‌కు కార్మికుల నుండి స్పందన చాలా పరిమితంగా వుంది. అందులో వారికి ఎలాంటి ప్రయెజనం కనపడకపోవడం అందుకు కారణం. పైగా 'ఈ-శ్రమ' నెట్ సౌకర్యంతో కూడుకున్నది కావడంతో కార్మికులు దీనిలో తమంత తాముగా రిజిస్ట్రేషన్ చేసుకోలేరు.ఇప్పటికే నిర్మాణ (సెస్సు-సంక్షేమ పథకాలు), వ్యవసాయ రంగాలలో (రైతు బంధు పథకం) పరిమితమైన ఇతర పథకాలు ఉన్నాయి. 140 రకాల వృత్తులలో కార్మికులు పనిచేస్తున్నట్లుగా గుర్తించామని మోడీ ప్రభుత్వం చెప్పింది. కానీ తాము ఏ రకమైన సామాజిక భద్రతను ప్రవేశపెట్టేదీ ఇంత వరకు నిర్ణయించలేదు. 'ఈ-శ్రమ' లో రిజిస్ట్రేషన్‌కు ఇ.పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ ఉన్న వారు అర్హులు కారు. సంఘటిత రంగంలో పని చేసే లక్షలాది మంది కాంట్రాక్టు వర్కర్లు, చిన్న మధ్యతరహా సంస్థల్లో పని చేసే కార్మికులకు ఈ రెండూ ఇప్పటికే ఉంటాయి. కాబట్టి వారు రిజిస్ట్రేషన్ చేసుకోలేరు.వలస కార్మికులకు సామాజిక భద్రతను కల్పించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకుండా 'వలస కార్మికుల చట్టం-1979' రద్దును ప్రకటించింది. దీనికి బదులుగా వచ్చేటటువంటి కోడ్ కాంట్రాక్ట్ కార్మికుల కష్టాలను పెంచుతుంది. 1979 చట్టం యజమానులకు, కాంట్రాక్టర్లకు, సబ్ కాంట్రాక్టర్లకు నిర్దేశిత ఆదేశాలు ఇచ్చింది. కాంట్రాక్టు కార్మికులను పెట్టుకోవాలంటే ముందుగా వీరు రిజిస్టరై ఉండాలి. ప్రతి వలస కార్మికుని సమాచారాన్ని, వారికి చెల్లించే వేతనాల వివరాల నమోదును స్పష్టీకరించింది. ఇవన్నీ ఇప్పుడు కోడ్‌లో లేవు. ఇటీవల అగ్ని ప్రమాదాలలో కార్మికులు చనిపోయినప్పుడు వారి గుర్తింపుకు వ్యక్తిగత రికార్డులు లేకపోవటం ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతుంది. వారు పలానా వారు అని గుర్తించటానికి వంశీకుల డిఎన్‌ఎ లను పరీక్షించాల్సి వచ్చింది. యజమానులు తమ దగ్గర ఉన్న వలస కార్మికుల నియామకం, నమోదు, రవాణా, నివాసం, కనీస వేతనం, కాలనుగుణ వేతనాలు తదితర సమాచారాన్ని తప్పకుండా నిర్వహించాలని 1979 చట్టం నిర్దేశించింది. వేతనాల చెల్లింపు, ఆరోగ్య సౌకర్యాల కల్పన, పని ప్రదేశంలో రక్షణ కల్పించే డ్రస్సులు, మంచినీటి సౌకర్యం, క్యాంటిన్, మరుగుదొడ్లు, విశ్రాంతి గదుల ఏర్పాటు, ప్రయాణ ఖర్చులను గ్యారంటీ చెయ్యటానికి-అయ్యే మొత్తం ఖర్చులో 40 శాతాన్ని సెక్యూరిటీ డిపాజిట్‌గా లైసెన్సింగ్ అధికారి తీసుకుంటారు. కాంట్రాక్టర్లుగానీ, ముఖ్య యజమాని గానీ వేతనాలు చెల్లించకపోతే ఈ నిధి నుండి చెల్లిస్తారు. ఈ హామీలను లేబర్ కోడ్‌లో ఉపసంహరించారు.1979 చట్టంలో ఇంకొక ముఖ్యమైన నిబంధన ప్రకారం వలస కార్మికులు పారిశ్రామిక వివాదాల పరిష్కార యంత్రాంగాన్ని...తాము పనిచేసే ప్రాంతాలు, స్వస్థలాలు రెంటిలోనూ వినియోగించుకునే అవకాశం ఉంది.

# మునుగోడులో మునిగేది ప్రజాస్వామ్యమే!



కెసిఆర్ వికారాబాద్‌లో మాట్లాడినా, మేడ్చల్‌లో మాట్లాడినా, మునుగోడు కోసం మాట్లాడినట్లే ఉంటోంది. ఎవరో చెప్పిన మాటలు విని మోసపోతే గోసపడతారని, ఆదమరిస్తే నష్టపోతారని, ఆలోచన లేకపోతే దెబ్బతింటారని ప్రజలను హెచ్చరిస్తున్నారు. మతం పేరుతో కులం పేరుతో దేశాన్ని ముక్కలు చేయాలని చూసేవాళ్లు ఉన్నారని వారి వల్ల ప్రమాదం ఉన్నదని చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితి మీద ప్రతి గ్రామంలో, బస్తీలో చర్చ జరగాలని పిలుపునిస్తున్నారు. ఎవరో ఏవో తప్పుడు మాటలు చెబుతారని నర్మగర్భంగా అంటున్నారు కానీ, ఆ ఎవరు ఎవరో చెప్పడానికి ఆయనకు దాపరికం లేదు. వికారాబాద్ సభలో చెప్పనేచెప్పారు, మోదీయే ప్రధానశత్రువు అని!కొద్దికాలంగా ప్రధానమంత్రి మీదా, ఆయన పార్టీ మీదా కెసిఆర్ నిప్పులు చెరుగుతున్నారు. కాంగ్రెస్ తనకు ఏకైక ప్రత్యర్థిగా నిలబడకుండా, వ్యతిరేక ఓట్లు చీల్చడం కోసమని ఆయన అట్లా బిజెపిపై గురిపెడుతున్నారని మొదట అనుకున్నారు. ఈ వైఖరి నమ్మదగినది కాదని, లోపాయికారీగా జాతీయ అధికారపార్టీతో అనుబంధం ఉన్నదని కూడా అనుమానించారు. కేవలం రాష్ట్రానికి అన్యాయం చేస్తోందన్న కారణం చేతనో, మతతత్వాన్ని పెంచిపోషిస్తోందనో బిజెపితో వైరం పెట్టుకున్నారని మాత్రం పెద్దగా ఎవరూ నమ్మలేదు. ఎందువల్ల ఆ వ్యతిరేకత మొదలయినా, మునుగోడు పరిణామంతో, కెసిఆర్ ఇక అదే వైఖరిలో పూర్తిగా కూరుకుపోక తప్పనిసరిస్థితి ఏర్పడింది. వ్యతిరేక ఓట్లను చీల్చడం అనే లక్ష్యం పోయి, తానూ బీజేపీ అనే ముఖాముఖీ పోటీకే ఆయన సిద్ధపడిపోయారు. మరి కాంగ్రెస్ ఏమవుతుంది? మహా అయితే మునుగోడు ఫలితం ప్రతికూలంగా వస్తే పీసీసీ అధ్యక్షుడి పదవికి గండం రావచ్చునుకానీ, టిఆర్ఎస్ విషయంలో మునుగోడు ఓటమి పదోనెంబర్ ప్రమాద సూచిక అవుతుంది. బిజెపి రథయాత్రకు ఇక పగ్గాలుండవు. అందుకే, ఇది కెసిఆర్‌కు అనివార్యంగా ఉనికి పోరాటంగా మారిపోతోంది. తనకు గడ్డురోజులు వచ్చే అవకాశం ఉన్నదన్న గుర్తింపు లేకపోతే, మోసపోతారు జాగ్రత్త అంటూ జనాన్ని హెచ్చరించరు. మేధావులు బుద్ధిజీవులు తెలంగాణను రక్షించుకోవాలంటూ పిలుపులివ్వరు. మంచీ చెడ్డా మాట్లాడే వాతావరణం రాష్ట్రంలో ఉండి ఉంటే, ఇటువంటి సందర్భంలో మేధావులు మాట్లాడతారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక శాసనసభ్యుడు, తన పార్టీ నాయకత్వం మీద నిరసనతో రాజీనామా చేస్తే, టిఆర్ఎస్ ప్రభుత్వానికి దాన్ని సవాల్‌గా చెబుతున్నారు. విచిత్రమైన సన్నివేశం! ఎవరి వాదనల్లో ఎంత హేతువు ఉన్నదన్నది పక్కన పెడితే, ఒక ఉపఎన్నిక, రాష్ట్రంలో రాజకీయాలను విపరీతంగా ప్రభావితం చేసి, పెద్దగా ప్రజల ప్రమేయం లేకుండానే, పెద్దగా పునాదీ నిర్మాణమూ లేని జాతీయ పార్టీకి అనుకూలతను సృష్టించబోతోంది! ఆ పార్టీ, తెలంగాణలో తనకు పరిమితంగా మాత్రమే బలం ఉన్నప్పటికీ, ఫిరాయింపుల సహాయంతో అధికారం చేజిక్కించుకోవచ్చునని వ్యూహరచన చేస్తున్నది. అందుకు ఉప ఎన్నికను వాడుకుంటున్నది! ఈ ఎన్నికలకు అయ్యే నిర్వహణ ఖర్చు, ఎన్నికలలో ప్రవహించే వేలకోట్ల ధనం అంతిమంగా ఎవరు భరిస్తారు? ఉప ఎన్నిక వస్తే, పథకాలు వస్తాయి, ఓట్లకు బదులుగా వేలకు వేలు డబ్బు వస్తుంది అని రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల ప్రజలూ ఆశపడే పరిస్థితి వచ్చింది! అసలు ఈ ఆయారామ్ గయారామ్‌లకు ఏవైనా సిద్ధాంతాలో ఆదర్శాలో ఉన్నాయా? రాజీనామాలు లేకుండానే ఇతర పార్టీల శాసనసభ్యులను, ఎంపీలను ఫిరాయించుకున్నందుకు కెసిఆరే బోనులో నిలబడాలి కనుక, ఆయన ఈ విషయంలో ఏమీ మాట్లాడలేరు. అలాగని, పార్టీ ఫిరాయిస్తూ రాజీనామా చేసినంత మాత్రాన, అది నైతిక, ప్రజాస్వామిక చర్య కానక్కరలేదు. మునుగోడు ఫిరాయింపు అనేక భవిష్యత్ ఫిరాయింపులకు జరుగుతున్న సన్నాహం అని మరచిపోకూడదు. వారు గెలిచినా వీరు గెలిచినా విధానం కాదు గెలిచేది, ధనమే!మొత్తం మీద ఇందులో గొప్ప ప్రజాస్వామిక అంశ లేదని చెప్పడానికి మేధావులు కానక్కరలేదు. ఎందుకు ఎవరూ చెప్పడం లేదంటే, పాలక పార్టీ కూడా తనను తాను నిలుపుకోవడానికి, ప్రతిపక్షం మీద గెలవడానికి పెద్దగా మెరుగైన పద్ధతులు అనుసరించడం లేదు మరి! బిజెపి ఈడీని ఉపయోగిస్తే, కెసిఆర్ పోలీసులను ప్రయోగిస్తారు! వరద ప్రాంతాలను చూడడానికయినా, ప్రాజెక్టులను పరిశీలించడానికయినా ప్రతిపక్షాల వారికి అనుమతులు ఉండవు. ఇక మునుగోడులో పోటాపోటీగా జరిగేవి, ఫిరాయింపులే! వాటికే, బిజెపి 'చేరికలు' అని ముద్దుపేరు పెట్టి, దానికో కమిటీ వేసి, కొందరు నాయకులకు ఆ బాధ్యత ఇచ్చింది. కెసిఆర్ సభలో ఎందరు చేరతారు, అమిత్ షా సభలో ఎందరు చేరతారు? మీడియాలో ఇవే కథనాలు! టిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ చేరికలు, బిజెపిలోకి టిఆర్ఎస్, కాంగ్రెస్ చేరికలు! ఎడాపెడా చేర్చుకోబడేది కాంగ్రెస్ వారే!ఈ సందర్భంగా ఒక ధర్మసందేహం రావాలి! ఒకప్పుడు సిపిఐ, కాంగ్రెస్ సీటు అయిన మునుగోడును 2014లో టిఆర్ఎస్ గెలుచుకుంది నిజమే. 2018లో అది కాంగ్రెస్ చేతిలోకి వెళ్లింది. కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి ఇప్పుడు పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, తిరిగి బిజెపి తరఫున అక్కడి నుంచే పోటీ చేయబోతున్నారు. లెక్క ప్రకారం చూస్తే, మొదటగా, వేరే పార్టీ నుంచి పోటీ చేసి కూడా ప్రజల విశ్వాసాన్ని గెలవవలసిన బాధ్యత రాజగోపాలరెడ్డిది. తన సిటింగ్ అభ్యర్థి నిష్క్రమణ తరువాత కూడా ఆ స్థానంపై తన పట్టును నిలుపుకోవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీది. అధికారంలో ఉన్న పార్టీగా ఉప ఎన్నికను తప్పనిసరిగా గెలవడమో, ఒకనాడు తన చేతిలో ఉన్న స్థానాన్ని తిరిగి చేజిక్కించుకోవడమో టిఆర్ఎస్‌కు నైతిక, రాజకీయ అవసరమై ఉండవచ్చును కానీ, తప్పనిసరిగా నెరవేర్చవలసిన సవాల్ కాదు. కానీ, రాజగోపాలరెడ్డి ఉదంతం కాంగ్రెస్పైకాక, టిఆర్ఎస్‌పై గురిపెట్టింది. అయినా, స్వీకరించనక్కరలేదు, మొత్తం వ్యవహారాన్ని తక్కువ చేసి ఉండవచ్చు, మా సిటింగ్ సీటు కాదు, అయినా హుజూర్‌నగర్ లాగా గెలవడానికి ప్రయత్నిస్తాం అని యథాలాపపు సమాధానం ఇచ్చి ఉండవచ్చు. కెసిఆర్ అట్లా చేయలేదు. హడావుడి చేయవద్దని సహచరులకు చెప్పినట్టు మొదట వార్తలొచ్చాయి కానీ, తరువాత ఆయనే హడావుడి మొదలుపెట్టారు. సవాళ్లు తీసుకోవడం కూడా ఒక వ్యసనం. ఇప్పుడిక యుద్ధరంగం సిద్ధమయింది.కాంగ్రెస్‌లో ఉన్నవాళ్లను, ఎవరో కొద్దిమందిని తప్ప, చాలామందిని కొనవచ్చునని కెసిఆర్ మునుపే నిరూపించారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ ఎవరైనా సరే తమ ఖాతాలో వేసుకోగలమని బిజెపి ధీమాగా ఉన్నది. పైగా, ఈటల రాజేందర్‌ను తరిమినట్టు తరిమి, తనవారిని బిజెపి శిబిరంలోకి నెట్టడంలో కెసిఆర్ దిట్ట. ఎమ్మెల్యేలు ఎంపీలు మాత్రమే కాదు, ప్రజాజీవితంలో ఉంటున్న పార్టీ నాయకులెవరైనా, లాభాల కోసం పదవుల కోసం ఫిరాయించడం అన్యాయం. దురదృష్టవశాత్తూ, తెలంగాణ రాజకీయవాదులలో అనేకులు ఏ సిద్ధాంతమూ లేకుండా పాదరసంలాగా ప్రవహించేవాళ్లు. తెలంగాణ ఉద్యమం ఈ రాష్ట్రాన్ని రాజకీయంగా ఎంతో చైతన్యీకరించిందని, నైతికంగాఎంతో ఉన్నతీకరించిందని భావించే వాళ్లు ఎవరైనా ఉంటే, వాళ్లు చాలా ఆశాభంగం చెందవలసిన వాస్తవికత ఇది! కమ్యూనిస్టులూ మజ్లిస్ వారూ అమ్ముడుపోవడంలో ఆరితేరినవాళ్లని బండి సంజయ్ అంటున్నారు. బిజెపి వారికి తెలంగాణలో ఒక షిండే దొరికితే, మజ్లిస్ కెసిఆర్‌తోనే ఉంటుందని చెప్పగలమా? మునుగోడులో ఒకవేళ బిజెపి గెలిస్తే, జాతీయస్థాయి అధికారమూ రాష్ట్రంలో చేరికలూ కలసి, ఉనికి లేని చోట కూడా ఉధృతమైన విజయాలను ఇస్తాయని చేస్తున్న ఊహలు మరీ అంత అసాధ్యమైనవేవీ కావు. ఈ ప్రమాదాన్ని చాలా ముందే కెసిఆర్ గుర్తించారా? పార్లమెంటులో కాంగ్రెస్ సభ్యులతో కలసి ప్రభుత్వ వ్యతిరేక కార్యాచరణలో పాల్గొనమని సూచించినప్పుడే, ఒక సుదూర సంభావ్యతకు తెరలేపారా? తన విమర్శలలో కాంగ్రెస్ మీద కనికరం చూపడంలో ఏమైనా మతలబు ఉన్నదా? జాతీయగీతాలాపనకు నెహ్రూ విగ్రహాన్ని వేదిక చేసుకోవడంలో కాంగ్రెస్‌కు సందేశం పంపిస్తున్నారా? రాష్ట్రం బాగుపడాలంటే, కేంద్రంలో మంచి ప్రభుత్వం ఉండాలని పదే పదే అంటున్న మాటల వెనుక, అంతరార్థం ఏమిటో? గోవు లాంటి కాంగ్రెస్‌ను చంపి, పులి లాంటి బిజెపిని మీదికి తెచ్చుకున్నాడని కెసిఆర్ గురించి రాజగోపాలరెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పుడు దేశానికీ, తనకీ ఎదురవుతున్న ప్రమాదం గురించి కలవరం చెందుతున్న కెసిఆర్, ఈ పరిణామంలో స్వయంకృతం ఉన్నదని తెలుసుకున్నారో లేదో? ప్రజాస్వామ్యాన్ని పార్టీలూ ప్రభుత్వాలూ రక్షిస్తే, ప్రజాస్వామ్యం వాటిని రక్షిస్తుంది. ఈ సత్యాన్ని గ్రహించి, కెసిఆర్ తన వైఖరులను, వ్యవహార సరళిని మార్చుకుంటే, మునుగోడులో కానీ, ఆ తరువాత కానీ రాజకీయ అలజడులను తట్టుకునే స్థైర్యం కలగవచ్చు. తన పార్టీని ఎంత బలంగా స్థిరంగా నిలుపుకుంటారన్నదే ఇక నుంచి ఆయన ప్రయాణంలో ముఖ్యమైన భాగం. బంగారు, వజ్రాల తెలంగాణ బృందంలో తనతో నిలబడేవారెవరో, జారుకునేవారెవరో గ్రహించి జాగ్రత్తపడితే, నిజమైన నమ్మకమైన సహచరులను గౌరవించి విశ్వాసం కలిగించగలిగితే, చేరికల కమిటీలకు పెద్ద పని ఉండదు!

## ధరా భారాలతో నలిగిపోతున్న ప్రజలు



దేశంలో ద్రవ్యోల్బణం పైపైకే చూస్తోంది. చిల్లర ధరల సూచీ ప్రకారం గణించే ద్రవ్యోల్బణం రేటు ప్రస్తుతం 7 శాతంగా ఉంది. నిత్యావసరాల ధరల బట్టీ గణించే ఈ సూచీ ద్వారా తిండి గింజల ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోవచ్చు. ద్రవ్యోల్బణం రేటు రెండు శాతం నుండి ఐదు శాతంగా ఉండడం ఆరోగ్యకరం. అది ఆరు శాతంగా ఉండడం భరించగల స్థాయి. అది అంతకు మించితే ప్రజలు ధరలతో తీవ్రంగా అల్లల్లాడుతున్నట్లు. ద్రవ్యోల్బణం అరికట్టడానికి అన్ని చర్యలూ చేపట్టినట్టు, అది మోస్తరుగా పెరగడం తప్పించి, పెద్దగా పెరిగే అవకాశం లేదంటూ ఆ మధ్య ఆర్థిక మంత్రి ఆశాభావం వెలిబుచ్చారు. రిజర్వు బ్యాంకు కూడా ఒకేసారి వడ్డీల్ని పెంచింది. అయినా సరే ఇప్పుడు ద్రవ్యోల్బణం 7 శాతంగా నమోదు కావడం ఆందోళనకరం. అంటే కట్టడి చర్యలు సమర్ధవంతంగా పని చెయ్యడం లేదు. ఫలితంగా ప్రజలు, ముఖ్యంగా సామాన్యుల బాధలు వర్ణనాతీతం. మళ్ళీ కట్టడి చర్యల్లో భాగంగా రిజర్వు బ్యాంకు మరింతగా వడ్డీల్ని పెంచితే అది ప్రజానీకంపై మరింత భారాన్నే మోపుతుంది. అన్నిరకాల లోన్లు, రుణ వాయిదాల చెల్లింపులు అదనపు భారంగా తయారౌతాయి. కాబట్టి ప్రభుత్వం రిజర్వు బ్యాంకు ద్వారా వడ్డీలు పెంచే చికిత్సకే మొగ్గు చూపించకుండా, అదే ఏకైక మార్గంగా చూడకుండా మిగతా ప్రయత్నాలు చెయ్యాలి.

## జీవ కోటి రక్షణ కవచం ఓజోన్

సూర్యకాంతి లేకుండా భూమిపై జీవం సాధ్యపడదు. అత్యంత శక్తివంతమైనవి కావడం వల్ల సూర్య కిరణాలు పూర్తిగా భూమిని తాకితే జీవులకు హాని కలిగిస్తాయి. సూర్యుని నుంచి వెలువడే అతినీల లోహిత కిరణాలను ఓజోన్ పొర గ్రహించి భూమిపై జీవరాశికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. అతినీలలోహిత కిరణాలను ఓజోన్ వడకట్టకపోతే చర్మం వంటి రక్షణ పొరలలోకి చొచ్చుకుపోతుంది. మొక్కలు, జంతువులలో డి.ఎన్.ఎ అణువులను దెబ్బతీస్తుంది. సముద్ర జీవులకు హాని కలుగుతుంది. ప్రాణాంతక చర్మ క్యాన్సర్ మెలనోమా మరియు అకాల వృద్ధాప్యాన్ని కలిగిస్తుంది. ఈ విధంగా ప్రాణులకు నష్టం కలుగకుండా ఓజోన్ పొర కాపాడుతుంది. ఫ్రిజ్‌ల వంటి శీతలీకరణ యంత్రాలు, ప్లాస్టిక్ వస్తువుల తయారీ పరిశ్రమల నుండి, మంటలను ఆర్పే టెక్నాలజీ వాడకం మొదలగు ప్రక్రియల వలన క్లోరిన్, బ్రోమిన్ వాయు అణువులు వాతావరణంలో కలుస్తాయి. పెట్రోలు, డీజిల్ మొదలగు ఇంధనాలతో నడిచే మోటారు వాహనాలు, యంత్రాలు వెదజల్లే కాలుష్యం వలన కూడా ఓజోన్ పొరను నాశనం చేసే రసాయనాలు వాతావరణంలో కలుస్తాయి. అవి మెల్లగా స్ట్రాటో ఆవరణంలోకి చేరతాయి. ఇక్కడకు చేరిన క్లోరిన్, బ్రోమిన్ అణువులు ఓజోన్ పొరను నాశనం చేస్తాయి. ఓజోన్ పొరను పరిరక్షించేందుకు....పెట్రోలు, డీజిల్ మొదలగు ఇంధనాల మీద నడిచే వాహనాలు, యంత్రాల వాడకం తగ్గించాలి. వ్యక్తిగత వాహనాల సఖ్యను తగ్గించాలి. వాటి స్థానే ప్రజారవాణా వ్యవస్థను అభివృద్ధి పరచాలి. పర్యావరణ హిత సోలార్, ఎలక్ట్రిక్ వాహనాలను అభివృద్ధి చేయాలి. క్లోరో ఫ్లోరో కార్బన్ల, హైడ్రో క్లోరో ఫ్లోరో కార్బన్లను కలిగిన రసాయన సమ్మేళనాల వాడకాన్ని ఏవిధమైన మినహాయింపులు లేకుండా ఖచ్చితంగా అమలుచేయాలి. ప్రభుత్వాలు ఓజోన్ క్షీణత పదార్థాల ప్రత్యామ్నాయాలు కోసం పరిశోధనలను ప్రోత్సహించాలి. పర్యావరణ హితమైన సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి. ప్రజా సైన్స్ శాస్త్రవేత్తలు, పర్యావరణ వేత్తలు, పర్యావరణ ప్రేమికులు ఓజోన్ పొరకు సంభవిస్తున్న ప్రమాదాన్ని, దాని పర్యవసానాలను ప్రజలలో ప్రచారం చేయాలి. ఇది ఒక మానవజాతి తక్షణ కర్తవ్యంగా గుర్తింపచేయాలి.

## విజయవాడలో జరుగు సిపిఎం భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి



నందిగామ సెప్టెంబర్ 18 ప్రజాపాలన ప్రతినిధి: ఆ ది వారం సిపిఎం నందిగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 18వ వార్డులో కరపత్రాలు పంపిణీ నిర్వహించడం జ రిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యు లు చనుమోలు, సైదులు కటా రపు గోపాల్ లు మా ట్లాడుతూ ప్రత్యేక హోదా, విభజన హామీల అమ లు లో రాష్ట్రాన్ని దగా చేసిన మోడీ సర్కార్ నిలదీయండి అన్నారు8 సంవత్సరాల బిజెపి, మోడీ పాలనలో దే శం అన్ని రంగాలలో అధోగతి పాలయిందన్నారుని త్యవసర వస్తు ధరలు చుక్కలంటు తున్నాయి., బి య్యం, పాలు, నూనెలు, పప్పు దినుసులతో సహా అ న్ని వస్తువులపై జివిస్టి పేరుతో భారం మోపుతున్నా రువంట గ్యాస్ సిలిండర్, పెట్రోల్ ,డీజిల్ పై ,ఇష్టం వ చ్చినట్టు ధరలు పెంచారన్నారుఈ విధానాలకు వ్య తిరేకంగా సెప్టెంబర్ 24వ తేదీన భారీ బహిరంగ సభ శనివారం ఉదయం 10 గంటలకు విజయవాడ జిం ఖానా గ్రౌండ్ లో సభ జరుగుతుంది ఈ సభకు అంద రూ పాల్గొనాలని సిపిఎం పార్టీ పిలుపునిచ్చిందిఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ,సయ్యద్ ఖాసిం, జి గోపి నాయక్, ఏవి నారాయణ, బత్తుల వెం కటేశ్వర్లు, ఉప్పు శీను, కుమారి ,పుల్లయ్య ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పంచల వేడుకలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను



జగ్గయ్యపేట సెప్టెంబర్ 18 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణంలోని పివిఆర్ గార్డెన్స్ నందు డిప్యూటీ తహసి ల్దా ర్ నాగరాజు కుమార్తె,కుమారునికి ఓణీలు పంచల వే డుక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉ దయ భాను పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు ఈ కా ర్యక్రమంలో పట్టణ ప్రముఖులు ప్రజలు తదిత రులు హాజరైనారు.

## మాజీ ఉపముఖ్యమంత్రి చినరాజప్పని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పరమట శ్యామ్ కుమార్



అమలాపురం( ప్రజా పాలన) :ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి పెద్దాపురంశాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప ని,వరుసగాముడోవసారి పెద్దాపురం అసెంబ్లీ స్థానానికి పోటీచేయటానికి పెద్దాపురంఅభ్యర్థిగా ముందస్తుగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎంపికచేయటం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం చినరాజప్ప ని ,తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర తెలుగుయువత మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి - సమనస గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ కలిసిపుష్పగుచ్చంతోశు భాకాంక్షలుతెలియజేశారు. నిమ్మకాయల చినరాజప్ప ఎంపిక పట్ల పరమట శ్యామ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

## పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రచారకార్యదర్శి సింగపల్లి దుర్గా శ్రీను



అమలాపురం (ప్రజాపాలన):ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ కార్యదర్శులరాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఆదివారం నూతనంగా ఏర్పడిన జిల్లాసంఘం ఏర్పాటు లో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రచారకార్యదర్శి మీడియా (పబ్లిసిటీ సెక్రెటరీ)గా సింగంపల్లి దుర్గా శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అయిన ఎన్నిక పట్లపలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గడప గడపకు కార్యక్రమంతో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి, మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఓ ప్రకటనలో తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గంలోని మొత్తం 96 సచివాలయాలకుగానూ 40 వార్డు సచివాలయాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తిచేసుకున్నట్లు వెల్లడించారు. ఆయా సచివాలయాల పరిధిలో అభివృద్ధి పనులకు సంబంధించి జిల్లా కలెక్టర్, వీఎంసీ కమిషనర్ సమన్వయంతో ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు వివరించారు. ఒక్కో సచివాలయానికి రూ. 20 లక్షల చొప్పున మొత్తం రూ. 8 కోట్లకు సంబంధించి ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. నిధులు విడుదలైన వెంటనే ప్రాధాన్యత క్రమంలో ఆయా డివిజన్లలో రోడ్లు, త్రాగునీరు, మురుగునీటి పారుదల, విద్యుత్ వ్యవస్థ సహా మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని తెలియజేశారు.

వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లతో పేదల ఆరోగ్యానికి భరోసా

నగరాలు, పట్టణాలలో నివసించే ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మరింత పటిష్ట పరుస్తున్నట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. సెంట్రల్ నియోజక వర్గానికి సంబంధించి ఒక్కొక్కటి రూ. 80 లక్షల వ్యయంతో మంజూరైన 4 వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్లు (వాంబేకాలనీ, అయోధ్యనగర్, దేవీనగర్, ఇందిరానాయక్ నగర్) తుది మెరుగులు దిద్దుకుంటున్నట్లు వివరించారు. ఇందులో అయోధ్యనగర్ హెల్త్ సెంటర్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రతిఒక్క హెల్త్ సెంటర్లోనూ ఒక మెడికల్ ఆఫీసర్, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్, ఇద్దరు స్టాఫ్ నర్సులు, ఒక క్లీనింగ్ పర్సన్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తున్నట్లు తెలిపారు. అలాగే శాశ్వత భవనాలు ఉన్న హెల్త్ సెంటర్ల మరమ్మతుల కోసం రూ. 10 లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందని మల్లాది విష్ణు అన్నారు. దీంతో ఆరోగ్య కేంద్రాలలో మౌలిక సదుపాయాలతో పాటు ల్యాబ్ లు ఏర్పాటు చేసేందుకు ప్లాట్ ఫామ్ ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలియజేశారు. మరోవైపు రోగి ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్ ఆధారంగా ఎలక్ట్రానిక్ ఐడీని క్రియేట్ చేసే నూతన విధానాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు వివరించారు. ఈ హెల్త్ ఐడీ ద్వారా రోగి ఎన్నిసార్లు ఆస్పత్రికి వచ్చినా వారి పాత రిపోర్టులన్నింటినీ ఆన్ లైన్ లో చూసే అవకాశం ఉంటుందన్నారు. నిరుపేదల ఆరోగ్యం కోసం అహర్నిశలు తపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతిఒక్కరూ అండగా నిలవాలని మల్లాది విష్ణు కోరారు.

## వైసీపీ పాలనలో రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి



తాడేపల్లిగూడెం, సెప్టెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలుగుదేశం పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ మహిళా సాధికారత సమావేశం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ వలవల బాబ్జీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సాధికారత రావాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతుంటే మహిళా మంత్రులు చోద్యం చూస్తున్నారని ఆమె విమర్శించారు. వైసిపి ప్రభుత్వంలోని మంత్రులు, మాజీమంత్రులు రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి బూతుల పంచాంగాన్ని బాగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ను ఇష్టం వచ్చినట్లుగా అసభ్య పదజాలంతో మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. చంద్రబాబును, ఆయన కుటుంబ సభ్యులను విమర్శించడమే ప్రధాన లక్ష్యంగా జగన్ అనుచరులు, వైసీపీ నేతలు పనిచేస్తున్నారని ఈఅరాచకాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో వారు తగినమూల్యం చెల్లించక తప్పదని డాక్టర్ రాజ్యలక్ష్మి హెచ్చరించారు. పాదయాత్రలో జగన్ ప్రజల నెత్తిన చేతులుపెట్టి ఇచ్చిన మద్యపాన నిషేధం హామీని మరచి కల్తీసారాతో ఎన్నో ప్రాణాలనుతీసి వారి కుటుంబాలను రోడ్డున పడేసారని తన చేతగాని పాలనతో రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్ళారని రాజ్యలక్ష్మి విమర్శించారు. ఇప్పటికైనా జగన్ అండ్ కో చంద్రబాబును విమర్శించడం మాని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని లేనిపక్షంలో భవిష్యత్తులో తగినమూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుభద్ర దేవి, పార్లమెంటరీ మహిళా కమిటీ కార్యదర్శి బెజవాడ మహాలక్ష్మి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మాధురి, పట్టణ మహిళా అధ్యక్షురాలు కోరా రాజేశ్వరి, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## తెదేపాతోనే బీసీల అభివృద్ధి



నరసాపురం, సెప్టెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి): అమరావతిలో బుధవారం జరగనున్న తెదేపా బీసీ కన్వీనర్ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించేలా సన్నాహకాలు చేస్తున్నామని తెదేపా నేత, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ అన్నారు. ఆదివారం స్థానిక నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పలువురు బీసీ నేతలు మాట్లాడారు. ఈసందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీలపార్టీ అని బీసీలకు అండగా, బీసీలు నిండుగా ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని బీసీల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని అన్నారు. బీసీలకు పలు కార్పొరేషన్ పదవులు, చైర్మన్ పదవులు ఇచ్చి కూర్చోవడానికి కుర్చీ కూడా లేకుండా చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి బీసీలంతా తగినవిధంగా బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. సంచారజాతుల రాష్ట్ర కన్వీనర్ పెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఎన్టీ రామారావు సంచారజాతులు అని ఏర్పాటుచేసి వారి అభివృద్ధికోసం ఎన్నో విధాలుగా కృషి చేశారని సంచారజాతుల అభివృద్ధికి ఎంతో కృషిచేసిన పార్టీ తెదేపా అన్నారు. ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ అని చెప్పుకునే వ్యక్తి కనీసం సంచారజాతుల అభివృద్ధి కోసం ఏవిధమైన కార్యక్రమాలు చేపట్టలేదని ప్రభుత్వ పథకాలగురించి మాట్లాడటమే గాని సంచార జాతుల అభివృద్ధికి ఇంతవరకు కనీసం ఒక పనైనా చేపట్టారా విమర్శించారు. ఈకార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, గుబ్బల నాగరాజు, జోగి పండు, గుబ్బల రాధాకృష్ణ, వాతాడి ఉమామహేశ్వరరావు, తాడివాడ రమేష్ బాబు, నడిపూడి కృష్ణ, శీలం హరికృష్ణ, కోరాడ పాపారావు, మల్లాడి మూర్తి, తిరుమాని శశిదేవి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్నతోనే అభివృద్ధి సాధ్యం: టిడిపి మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్



పోరుమామిళ్ల మండలంలోని టేకురుపేట గ్రామంలో ఆదివారం టిడిపి మండల అధ్యక్షుడు నగరి భైరవ ప్రసాద్ ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ ఏకమై ఒక సైనికుల యుద్ధం చేసి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనను ప్రజలు గమనించి మరలా మోసపోకుండా 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని వారు అన్నారు. అదేవిధంగా మండల పరిధిలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని వారు అన్నారు. అదేవిధంగా వచ్చే నెల 8న జరగబోవు బాదుడే బాదుడు కార్యక్రమానికి గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు..

## సిపిఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ ఆఫీసులో షేక్ ఫిరోజ్ అధ్యక్షతన సమావేశం



వినుకొండ సెప్టెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి): ఏనుగుపాలెం రోడ్ లో గల సిపిఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ ఆఫీసులో షేక్ ఫిరోజ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పట్టణంలోని పేదల సమస్యలు కార్మికుల సమస్యలు పలు సమస్యలపై చర్చించారు. ఈ సమస్యల పైన ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి పట్టణ కమిటీ ని ఎన్నుకొన్నారు.ఏడుగురు తోటి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది అని కమిటీ అధ్యక్షులుగా ఎం చిదంబరం ఎస్ఎస్ రఫీ షేక్ ఫిరోజ్, గుంజల ప్రకాష్ భాస్కర్, ఎస్కే షాజహాన్, పి అంజి ని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కమిటీ కార్యదర్శిగా ఎం చిదంబరం, సహాయ కార్యదర్శిగా ఎస్ ఎస్ రఫీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి వినుకొండ నియోజకవర్గం సిపిఐ ఎంఎల్ లేబరేషన్ నాయకులు బి కోటేశ్వరరావు పాల్గొని వీరికి అభినందనలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం



ప్రజాపాలన ప్రతినిధి : కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తేదీ 18-09-2022న 54 వ ఉచిత హోమియో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ రోజు మెడికల్ క్యాంపు లో 110 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితముగా హోమియో మందులు ఇస్తున్నాము అని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేసారు ఈ ఒక్క క్యాంప్ ఉద్దేశం ఎక్కువ శాతం వృద్దులు కీళ్ల నొప్పులతో బాధపడేవారే ఉన్నారు దాని నిమిత్తం ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశాం ఈ కార్యక్రమంలో డాక్టర్లు టి జగన్నాధ రావు, టి జె మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే ఎస్ ఎన్ మూర్తి, కె చంద్ర శేఖర్, కే వి భానోజీరావు, కే శ్రీనివాసరావు,మరియు ఫౌండేషన్ సభ్యులు ,%జ% లక్ష్మణరావు, %జ% శ్రీనివాసరావు, ,%జ% రాంబాబు,ఎం శంకర్,గంధ రాము,, %అ% అశోక్, %జ% తాతాజీ, పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లోనే మహిళ ప్రశవం



వినుకొండ సెప్టెంబర్ 18 (ప్రజా పాలన ప్రతినిధి) :నూజెండ్ల మండలం తెల్లపాడు గ్రామానికి చెందిన రోషిని (24) కి పురిటినొప్పులు రావడంతో గ్రామంలోని ఆశా వర్కర్ భాగ్యలక్ష్మి 108 కి కాల్ చేయగా సకాలంలో వచ్చిన అంబులెన్స్ (108) సిబ్బంది పైలెట్ జి.శ్రీని 'వాసరావు,ఈ ఎం టి.కే ఏడుకొండలు వినుకొండ ఆసుపత్రికి తీసుకువస్తుండగా మార్గ మధ్యలో పురిటి నొప్పులు అధికం కావడంతో సిబ్బంది కాన్పు చేయగా మగబిడ్డకు జన్మనిచ్చిన రోషిని. తల్లి బిడ్డ ఇద్దరిని క్షేమంగా గవర్నమెంట్ హాస్పటల్ కు తరలించిన 108 సిబ్బంది.

# గత ప్రభుత్వంలోనే అత్యంత అవినీతిపరుడైన మంత్రిగా ప్రత్తిపాటి పుల్లారావు పేరు తెచ్చుకున్నాడు: ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ సెప్టెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి):వినుకొండ పట్టణం లో వైస్సార్సీపీ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పై మాటల తుటాలు పేల్చారు. గత ప్రభుత్వంలోనే అత్యంత అవినీతిపరుడైన మంత్రిగా ప్రత్తిపాటి పుల్లారావు పేరు తెచ్చుకున్నాడు అని అన్నారు.ఇంట్లో కౌంటర్ ఏర్పాటు చేసి ప్రతి రోజు కొన్ని లక్షలు రూపాయలు ప్రజల దగ్గర నుంచి వసూలు చేసేవాడు.రాష్ట్రంలో కౌంటర్ కింగ్ ప్రత్తిపాటి పుల్లారావు అంటే తెలియని వారు ఎవ్వరు లేరు.గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ దోచుకున్న సొమ్ముతో ఇతర రాష్ట్రాలలో పెట్టుబడులు పెట్టుకున్న విషయం ప్రజలు ఎవ్వరు మరిచిపోలేదు.ప్రభుత్వం టెక్స్ టైల్స్ రంగాన్ని ప్రోత్సహించేందుకు 200 కోట్లు సబ్సిడీ రూపంలో పరిశ్రమలకు ఇచ్చింది అని నేను అసెంబ్లీలో చెబితే దానిని 700 కోట్లు అని ప్రత్తిపాటి పుల్లారావు చెప్పడం అతని అజ్ఞానం.అసెంబ్లీ విలువ తెలిసిన నేను అసెంబ్లీ సాక్షిగా నువ్వు 20 కోట్లు అడిగావని చెప్పిన మాట వాస్తవం.అబద్దాల బ్రతుకు ప్రత్తిపాటి పుల్లారావుది,కేవలం నేను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను, కాబట్టే నన్ను మీరు వ్యాపార పరంగా టార్గెట్ చెయ్యలేదా. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉండే నాపై నిందలు వేస్తే ప్రజలు క్షమించరు.నువ్వు అవినీతి జగలవు, కాబట్టే చిలకలూరిపేటలో రజినమ్మ చేతిలో ప్రజలు నిన్ను చిత్తు, చిత్తుగా ఓడించారు.కనీసం టోల్ గేటులో డబ్బులు కూడా కట్టకుండా మీ భార్య టోల్ గేటు సిబ్బందితో గొడవ పెట్టుకున్న విషయం రాష్ట్రం మొత్తం చూడలేదా. అగ్రిగోల్డ్ భూముల కుంభకోణంలో ప్రధాన పాత్ర ప్రత్తిపాటి పుల్లారావుది కాదా?నేను మొదట ప్రజారాజ్యం తరపున వినుకొండలో పోటీ చేసి ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన తర్వాత కాంగ్రెస్ లో చేరకుండా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరి పెదకూరపాడు, వినుకొండ నుండి పోటీ చేశాను.ఏ పార్టీ అధికారంలో ఉంటే నేను ఆ పార్టీలో ఉంటానని ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడటం ఆయన అజ్ఞానం అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు.

## ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేందుకు మూడు రాజధానులు: టి.డి.పి.బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, సెప్టెంబర్ 18, ప్రజాపాలన : ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేందుకు, సీఎం జగన్ మూడు రాజధానుల నాటకం ఆడుతున్నార ని, ప్రజలందరూ వైసీపీ నాటకాలను గమనిస్తున్నారని, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. అమరావతిని చిదివేయ్యాలనే వైసిపి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని చేస్తుందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా అమరావతి ఆగదని, ఆంధ్రుల కలల రాజధాని అమ రావతిని కట్టి తీరుతామన్నారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అకృత్యాలు, అరాచకాలు, విధ్వంసాలను ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. ప్రజలు సరైన సమయంలో, సరైన తీర్పు ఇస్తారన్నారు. ఎన్నికల ముందు వరకు, అమరావతికి మద్దతు తెలిపిన, ప్రతిపక్ష నాయకుడు జగన్ అధి కారంలోకి వచ్చాక, మాట తప్పి,మడమ తిప్పారని మండిపడ్డారు. కోర్టులో ఎన్నిసార్లు చివాట్లు తిన్నా, ఈ ప్రభుత్వం తీరు మార్చుకోవడం లేదన్నారు. సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి భంగపాటు తప్పదన్నారు. అన్ని ప్రాంతాలకు సమదూరం, నీటి వనరు, రవాణా వనరులు ఉన్న అమరావతిని, రాజధానిగా చంద్రబాబు ఎంపిక చేశారని తెలిపారు.ఒక ప్రణాళిక, ఒక విజన్‌తో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుడితే, ఒక ప్రణాళిక,ఒక అవగాహన లేని నేటి ముఖ్యమంత్రి జగన్, రాజధానిని సర్వనాశనం చేస్తున్నాడ న్నారు. రైతుల సమ్మతితో 33 వేల ఎకరాలను, స్వచ్ఛందంగా సేకరించిన ఘనత చంద్రబాబు నాయుడు దేనన్నారు. ప్రజలందరి మద్దతుతో, ప్రపంచం నివ్వెర పోయేలా అద్భుత రాజధానిని నిర్మించడం కోసం, అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. ఒక్క నిర్మాణం పూర్తి కాలేదని వైసిపి ప్రభుత్వం ప్రచారాలు చేస్తుందన్నారు. ప్రస్తుతం పాలన సాగిస్తున్న భవనాలన్నీ, చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో కట్టిన వైనాన్ని గుర్తుంచుకోవాలన్నా రు. విధ్వంసం, అరాచకం తప్ప, రాష్ట్రంలో అభివృద్ధి జాడలు లేవన్నారు. జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు అనేది, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం కోసమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల మహాపాదయాత్రకు కులమతాలకతీతంగా, అన్ని ప్రాంతాల వారి మద్దతు ఉందని స్పష్టం చేశారు. మూడేళ్లుగా విశాఖను,అభివృద్ధి చేయలేని ముఖ్యమంత్రి ఇప్పుడు ఏం చేస్తారని ప్రశ్నించారు. కేవలం రాజధాని ప్రకటించడం ద్వారా, ఏం సాధిస్తారని ప్రశ్నించారు. మూడున్నర సంవత్సరాలుగా విశాఖపట్నాన్ని, అన్ని రకాలుగా దోచుకున్నారని ఆరోపించారు. భూముల కబ్జాలకు పాల్పడ్డారని, వారి ఆస్తులు పెంచుకోవడం కోసం, పాకులాడుతున్నారని ఆరోపించారు. తొలుత ఎమ్మెల్యే ఏలూరి అమరావతి రైతు రథం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాత్ర విజయవంతం కావాలని, రైతుల ఆకాంక్షలను, ఆ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నెరవేర్చాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే ఏలూరితో పాటు, అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ,కొండేపి శాసనసభ్యులు డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, మాజీ ఎమ్మెల్యే అరమిల్లి రాధాకృష్ణ, బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ, తాడి పత్రి మున్సిపల్‌చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, తెలుగుదేశంపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.

-- పాదయాత్రకు తరలి వెళ్లిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు...

రేపల్లె నియోజకవర్గంలో అమరావతి టు అరసవల్లి అమరావతి రైతుల మహాపాదయాత్రకు మద్దతుగా, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, రైతులు, ప్రజలు పెద్దఎత్తున తరలి వెళ్లారు. అమరావతి రైతుల వెంట నడుస్తూ, మేమున్నామంటూ భరోసా కల్పించారు. ఆంధ్రుల రాజధాని అమరావతి, ఒట్టి మాటలు కట్టిపెట్టి గట్టిమేలు తలపెట్ట వయ్యా జగన్ రెడ్డి అంటూ, పెద్దఎత్తున నినాదాలు చేశారు.చిన్నగంజాం, పర్చూరు, యద్దనపూడి, ఇంకొల్లు, మార్టూరు,కారంచేడు మండలాల నుంచి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## రైతుల సంక్షేమమే ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ ల లక్ష్యం: ఆర్ బి కె చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, సెప్టెంబర్ 18, ప్రజాపాలన : పంటలకు వచ్చే తెగుళ్లు, క్రిమి కీటకాదులు చీడ పీడల నివారణకు జీవామృతం,మొక్కల పెంపకం అవసరమని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి పేర్కొన్నారు. చీరాల మండలం గవిని వారి పాలెం పంచాయతీ పరిధి లో, పంటపొలాలను ప్రకృతి వ్యవసాయ అధికారులతో కలిసి, వ్యవసాయ సలహా మండలి(ఆర్బికే) చైర్మన్ రమణారెడ్డి పరిశీలించారు. రైతు లకు ఆవు మూత్రంతో తయారు చేసిన జీవామృతం, మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ, పంటపొలం గట్ల వెంట, ఈ అందజేసిన మొక్కలను నాటి, పెంచడం ద్వారా పురుగులను నివారించవచ్చుఅన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి (ఆర్బికే) చైర్మన్ కావూరి రమణారెడ్డి, మండల ప్రకృతి వ్యవసాయ అధికారిణి మంజుల, సభ్యు లు గవిని సాంబయ్య, ఐ సి ఆర్ పి వాలంటీర్ పద్మజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో విద్య ఆగ్రహ దీక్ష పోస్టర్ను ఆవిష్కరించిన జి.వి ఆంజనేయులు



వినుకొండ సెప్టెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి):క్విట్ జగన్ సేవ్ ఎడ్యుకేషన్ అనే నినాదంతో వినుకొండ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో విద్య ఆగ్రహ దీక్ష పోస్టర్ను పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షుడు మరియు వినుకొండ మాజీ శాసనసభ్యులు జి.వి ఆంజనేయులు ఆవిష్కరించిన పోస్టర్ లోని అంశాలు జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ విద్యార్థులు అందరికి ఫీజు రీయింబర్స్ మెంట్ వర్తింప చేయాలి.ఎయిడెడ్ విద్య వ్యవస్థను పునరుద్ధరించి పేదలకు ఉచిత విద్యను అందించాలి. అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థికి విద్యా దీవెన వసతి దీవెన అమ్మఒడి పూర్తిస్థాయిలో అందించాలి.పాఠశాలల విలీన ప్రక్రియకు సంబంధించిన జీవోలు తక్షణమే రద్దు చేయాలని సంక్షేమ హాస్టల్స్ లో నాణ్యమైన మెనూ అమలు అమలతో పాటు మెస్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచాలి.విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలను అందుబాటులోకి తెచ్చి విద్యా కానుక యూనిఫాం పూర్తిస్థాయిలో అందరికీ అందించాలి. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడీని అరికట్టాలి.మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేసి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఎస్సై పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసి వెంటనే భర్తీ చేయాలి.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలకు సంబంధించిన జాబ్ క్యాలెండర్ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ పోస్టర్ ని రిలీజ్ చేసారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టి యన్ యస్ యఫ్ అధ్యక్షుడు కూరపాటి హనుమంతరావు మరియు వినుకొండ నియోజకవర్గం టి యన్ యస్ యఫ్ అధ్యక్షులు నర్రా కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి వీర గంధం ప్రశాంత్,లిసుధాకర్,అసెంబ్లీ అధికార ప్రతినిధి వక్కలగడ్డ నాగర్జున, శ్రీకాంత్ బ్రహ్మనాయుడు, సంతోష్ కుమార్ , ప్రకాష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## లిమాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో మాసిక జనరల్ బాడీ మీటింగ్ అధ్యక్షులుతాండ్రసాంబశివరావు



బాపట్ల జిల్లా ప్రజాపాలన: సెప్టెంబర్. 18:బాపట్ల విజయలక్ష్మి పురంలో జనరల్ బాడీ మీటింగ్ అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావుఆధ్వర్యంలో జరపబడినది. ఈ సమావేశంలో బాపట్ల నియోజకవర్గం లోని మాజీ సైనికులు పాల్గొని జయప్రదం చేశారు. మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ మాజీ సైనికులు ఏ సమస్య ఉన్నా యూనియన్ వారిని సంప్రదిస్తే యూనియన్ తోడుగా ఉంటుంది అని తెలియ జేశారు. ఆఫీసు కార్యాలయం ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు తెరవబడును అని మరియు మాజీ సైనికుల లైఫ్ సర్టిఫికెట్, సమస్యలు మరియు స్పర్ష్ సమస్యలు కూడా మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలోనే వీలైనంత త్వరగా పరిష్కరించబడును అని తెలియ జేశారు. సమావేశంలో అసోసియేషన్ సెక్రెటరీ తోట దుర్గా రావు, ట్రెజరర్ పువ్వాడ యలమంద మరియు మాజీ సైనికులు అందరూ కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యాంగ సంక్షేమ సంఘం సభ్యులు



అమలాపురం( ప్రజాపాలన ప్రతినిధి) :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా దివ్యంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒంటెద్దు వెంకన్న నాయుడు సమక్షంలో ఆదివారంఅమలాపురం గడియ స్తంభం సెంటర్ వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి దివ్యాంగులు పట్ల ముఖ్యమంత్రివర్యులు దివ్యాంగలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల అధ్యక్షుడు పరశురాముడు బొంతు శ్రీను, పెనుమాల నాగరాజు, సత్య దుర్గ. పొన్నాడి లక్ష్మణరావు.. సుబ్రహ్మణ్యం,, మోకా రాజు, ఎన్నారై గ్రూప్ ,మరియు దివ్యాంగ నాయకులు, మోరం నాని, అడపా తేజ, గొల్లపల్లి బాబి, పెట్ట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...

## శాంతి,భద్రతల సమస్యపై దృష్టి పెట్టాలి



భీమవరం, సెప్టెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) :రెండవ పట్టణంలో శాంతిభద్రతల విషయంలో పోలీసు అధికారులు చిత్తశుద్ధితో విధులను నిర్వర్తించాలని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రెండో పట్టణ సీఐ కృష్ణ కుమార్, ఎస్ఐలు రాంబాబు, అప్పారావులతో ఆయన మాట్లాడారు. ఇటీవల కాలంలో రెండవపట్టణంలో దొంగతనాల జోరు ఎక్కువగా ఉన్నదని శాంతిభద్రతల సమస్య కూడా కనిపిస్తుందని ఆయన అన్నారు. శాఖాపరంగా శాంతి భద్రతలను రక్షించడంలో పోలీసు అధికారులు నిజాయితీగా వ్యవహరించాలని శాసనసభ్యులు ఆదేశించారు. పట్టణంలోని ట్రాఫిక్ సమస్యను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు.

## జగన్ ప్రజావ్యతిరేక పాలనపై మార్పు ప్రారంభం




భీమవరం, సెప్టెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి) : నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని బీవీరాజు పార్క్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం తెలుగుదేశంపార్టీ అభిమాని సహాయంతో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలలో చర్చ మొదలైందని మార్పు ప్రారంభమైనదని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ ఒళ్ళు దగ్గర పెట్టుకుని పరిపాలన చేయాలన్నారు. పట్టణ కన్వీనర్ వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ టిడిపి నాయకుల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమాలకు విశేష స్పందన వస్తుందని ఈకార్యక్రమంలో అనేకమంది భాగస్వాములు కావటం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో గునుపూడి తిరుపాల్, గంట త్రిమూర్తులు, మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, సయ్యద్ నసీమాబేగం, పడమట సోమేశ్వరరావు, పాల శ్రీరామదాస్, మండవల్లి ఈశ్వర్, ఎస్.కె రబ్బానీ, ఎండి ఫిరోజ్, యలమంచిలి శ్రీనివాస్, పడమట నరసింహమూర్తి, నేదునూరి గంగాధర్, దొంగ వెంకటేశ్వరరావు, నల్లం గంగాధర్, మద్దుల మూర్తి, బొక్కా శ్రీనివాస్, తుంపుడి వెంకటకృష్ణగుప్తా, మల్లువలస రాము, సతివాడ హరిబాబు, కొండ్రు శ్రీనివాస్, భూపతిరాజు బుజ్జి రాజు, పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంభీరం పంచాయతీలో పందుల కలకలం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి :గతంలో ఎప్పుడూ లేని విధంగా పందులు విధుల్లో సంచరిస్తున్నయి ఒక వైపు వర్షాల కారణంగా ఎక్కడ నీరు అక్కడే ఉండి పోయి డెంగ్యూ మలేరియా జ్వరాలతో గ్రామంలో ప్రజలు హాస్పిటల్లలో ఇక్కట్లుకు గురవుతున్నారు ఈ పందులు పెంచేవారు మాత్రం విచ్చలవిడిగా వీధుల్లో వదిలిపెట్టి పోయారు పంచాయతీ నాయకులు కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లింది లేదు గతంలో అది కూడా కిందటి ఏడాది కరోనా సమయం లో తప్ప మరేసమయంలో బ్లీచింగ్ చల్లినట్టు దాఖలాలు లేవు ఓట్లు అడిగే నాయకులు ఎలక్షన్ టైం లో తప్ప మరి ఏ క్షణంలో అయినా ప్రజల్లో తిరిగి సమస్యల కోసం పట్టించుకునే వారే లేరు దయచేసి వీధిలో బ్లీచింగ్ పారిశుధ్య కార్మికుల చేత ప్రతి వార్డులో చల్లాలని పంచాయతీ ప్రజలు కోరారు.

## బీసీల ఆరాధ్య దైవం బి.పి. మండల్:మున్సిపల్ చైర్మన్ జంజనం.శ్రీనివాసరావు



చీరాల, సెప్టెంబర్ 18, ప్రజాపాలన : కేంద్ర ప్రభుత్వ సంస్థలలో వెనుకబడిన వర్గాలకు (బీ.సీ.లకు), 27శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అవకాశం కల్పించడానికి, బిందేశ్వరీ ప్రసాద్ మండల్ చేసిన అవిరామ కృషియే కారణమని,చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం.శ్రీనివాసరావు అన్నారు.చీరాల ఎన్జీవో హోంలో, హైమాహాస్పిటల్ అధినేత డాక్టర్ హైమాసుబ్బారావు అధ్యక్షతన, పుసులూరి.సత్యనారాయణ రచించిన, బీపీ మండల్‌కమిషన్ రిపోర్ట్ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, గౌరవఅతిథిగా రాష్ట్రదేవాంగకార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, విశిష్టఅతిథిగా చేనేతజనసమాఖ్య వ్యవస్థాపకఅధ్యక్షులు మాచర్ల మోహనరావు పాల్గొని ప్రసంగించారు.వారు మాట్లాడుతూ, మండలకమిషన్ ద్వారానే, ఓబీసీ లకు రిజర్వేషన్లు ఏర్పడ్డాయని, 1990లో అప్పటి ప్రధానమంత్రి వి.పి.సింగ్ మండల కమిషన్ అమలు పరుచుట వలన, ఎంతో మంది ఓబీసీల జీవి తాల్లో వెలుగులు నింపాయ న్నారు.బిపి మండల్ బీసీల అభ్యున్నతికి, చేసిన పలు సేవలను వక్తలు ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఇంజనీర్ అవార్డు గ్రహీత, పంచాయతీ శాఖకు చెందిన వి.బసంత్‌కుమార్‌ను, అతిథుల చేతులమీదుగా ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ అంగల కుదిటి.నాగవీరభద్రా చారి, మాజీ సర్పంచ్ ఊటుకూరి. వెంకటేశ్వర్లు, సిద్ధాబత్తుని సూర్యప్రకాశరావు, ప్రముఖ న్యాయవాది మస్తాన్ రావు,విద్యావేత్త ఎన్.పౌలస్, బిసి ప్రముఖులు పాల్గొన్నారు.

## పవన్ యాత్రకు అంతా సిద్ధం

విజయవాడ, సెప్టెంబర్ 18:తెలుగు రాజకీయాల్లో ప్రజాప్రతినిధులు చేసే యాత్రలకు ఒక ప్రత్యేక స్థానం? చరిత్ర ఉంది. ప్రజల కష్ట నష్టాలను తెలుసుకునేందుకు.. స్థానికంగా ఉన్న పరిస్థితులను అంచనావేసేందుకు అనేక పార్టీ ప్రతినిధులు పాదయాత్ర, బస్సు యాత్రలను చేశారు. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, వైఎస్సార్ నుంచి ప్రస్తుత సీఎం జగన్ వరకూ యాత్రలు చేసి.. ప్రజలను ఆకట్టుకుని తమ లక్షలను అందుకుని సీఎం పీఠాన్ని అధిరోహించిన వారే.. తాజాగా ఏపీలో మరో యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్.జనసేనాని. .అక్టోబర్ 5నుంచి ఏపీలో బస్సు యాత్రను చేయనున్నారు. ఈ నేపథ్యంలో పవన్ యాత్ర కోసం హైదరాబాద్ లో వాహనాన్ని రెడీ చేస్తున్నారు. తమ అభిమాన నేత యాత్ర సందర్భంగా పార్టీ శ్రేణులు ఏర్పాట్లు శరవేగంగా చేస్తున్నారు. అయితే ప్రస్తుతం పవన్ బస్సు యాత్రకు వినియోగించనున్న ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ బస్సు.. అప్పట్లో ఎన్టీఆర్ ఉపయోగించిన చైతన్య రథాన్ని పోలి ఉంది. రెగ్యులర్ బస్ లు, లారీలకు వాడే పెద్ద టైర్లు దీనికి వాడారు.బస్సు వెండి రంగులో ఉన్న ఈ బస్సు ప్రస్తుతం తుది దశ హంగులు అద్దుకుంటుంది. బస్సులో అవసరమైన అన్ని సౌకర్యాలను తయారీదారులు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే బస్సులో ప్రత్యేక సౌండ్ సిస్టమ్ కూడా వస్తుందని చెబుతున్నారు. ఈ నెల 26 లోపు పూర్తి స్థాయిలో రెడీ చేసి.. పవన్ కళ్యాణ్ కు అందజేయనున్నట్లు తెలుస్తోంది. బస్సు టాప్ నుంచి పవన్ కనిపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. యాత్ర జరిగినన్ని రోజులు బస్సులోనే పవన్ ఉంటారు కనుక.. ఆయన అవసరాలకు తగ్గట్టుగా సదుపాయాలను కల్పిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడ ఏ ప్రాంతంనుంచి పవన్ యాత్ర ప్రారభించనున్నారనేది.. ఈనెల 18 వ తేదీన ఖరారు చేయనున్నారు. యాత్ర ఎన్నిరోజుల పాటు, ఎన్ని విడతలుగా జరగాలనేది నిర్ణయించనున్నారు.

# స్టీల్ ప్లాంట్ పై యూ టర్నా...?




విశాఖపట్టణం, సెప్టెంబర్ 18, :ఆరు నూరైనా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ తప్పదని తేల్చి చెప్పిన బీజేపీలో మార్పు వచ్చిందా? పొలిటికల్ లెక్కల్లో వచ్చిన తేడాలు వెన్నులో వణుకు పుట్టించాయా? ప్రైవేటీకరణ తప్ప మరో మాట లేదన్న వాళ్లు ఇప్పుడు ప్రత్యామ్నాయాలు చూస్తున్నారా? 2014 నుంచి ఏపీలో బీజేపీని విభజన హామీల అమలు సమస్య నీడలా వెంటాడుతోంది. ఏపీకి ఎన్నో చేశామని.. హామీలు అమలు వరిచామని కమలనాథులు చెబుతున్నా.. అవి ప్రజల్లోకి పెద్దగా వెళ్లడం లేదు. కేంద్ర మంత్రులు రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నా పార్టీ పరంగా వర్కవుట్ కావడం లేదు. పైగా చేయని వాటి గురించి సూటి సుత్తిలేకుండా ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు జనాలు. ఇంతలో ఆ జాబితాలో చేరిందే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై కేంద్రం మూడ్‌కు అనుగుణంగా ఏపీ బీజేపీ నేతలు గతంలో కోరస్ ఇచ్చినా.. ఇప్పుడు వారి వైఖరిలో మార్పు వచ్చినట్టు తెలుస్తోంది. ఇందుకు రాజకీయ కారణాలు.. వివిధ సమీకరణాలు కీలకంగా పనిచేసినట్టు సమాచారం.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలై 570 రోజులు దాటింది. ప్రధాన పార్టీలన్నీ ఈ సమస్యను ఆయుధంగా చేసుకున్నాయి. చివరకు బీజేపీ మిత్రపక్షం జనసేన సైతం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తోంది. జనసేనాని ఎంత గొంతు ఎత్తినా వాటిని ఢిల్లీ బీజేపీ పెద్దలు పరిగణనలోకి తీసుకోలేదు. కానీ.. 2024 లోక్‌సభ ఎన్నికల లక్ష్యంగా పావులు కదుపుతున్న కేంద్ర బీజేపీ నాయకత్వం దక్షిణాదిలోని 144 ఎంపీ సీట్లపై కన్నేసింది. ఆ 144 సీట్లలో విశాఖపట్నం లోక్‌సభ స్థానం కూడా ఉండటం.. ఇక్కడ పాగా వేయాలంటే విభజన హామీల అమలుతోపాటు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం వారికి షాక్ ఇచ్చినట్టు తెలుస్తోంది. అందుకే ప్లాన్ బీని అమలు చేయబోతున్నట్టు లీకులు ఇస్తున్నారు బీజేపీ నేతలు. 2014 ఎన్నికల్లో విశాఖపట్నంలో బీజేపీ ఎంపీ గెలిచారు. అప్పుడు సిటీలో ఒక బీజేపీ ఎమ్మెల్యే కూడా ఉన్నారు. ప్రస్తుతం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీజేపీ నేత మాధవ్ కొనసాగుతున్నారు. దీనికి తోడు నగరంలో ఉత్తరాధికి చెందిన జనాలు ఎక్కువ కావడంతో అది కలిసివస్తుందనే లెక్కలు బీజేపీ నేతల దగ్గర ఉన్నాయట. అయితే స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం ఆ లెక్కల్ని తలకిందులు చేసినట్టు తెలుస్తోంది. ప్రైవేటీకరణపై నగర జనాలే కాదు.. సిటీలో స్థిరపడిన ఉత్తరాదివాళ్లూ ప్రతికూలంగా ఉన్నట్టు బీజేపీ నేతలు గ్రహించారట. ఆ విషయం తెలిసిన తర్వాత కేంద్రంతోపాటు బీజేపీ నేతల వైఖరిలో మార్పు వచ్చినట్టు టాక్. కొత్తలో ప్రైవేటీకరణకు అనుకూలంగా చర్యలు చేపట్టి.. ప్రకటనలు చేసిన నాయకులు కొంతకాలంగా సైలెంట్ అయ్యారు. దీర్ఘకాలిక రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రైవేటీకరణ అంశాన్ని అడ్రస్ చేయాలనే ఆలోచనలో బీజేపీ ఉన్నట్టు చెబుతున్నారు.విశాఖ ఉక్కును స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో విలీనం చేస్తారనే కొత్త చర్చకు తెరతీశారు. ఇక్కడి స్టీల్ ప్లాంట్‌కు ముందస్తుగా ముడిసరుకును సరఫరా చేయడం.. తన సామర్థ్య వినియోగాన్ని పెంచుకునేలా చర్యలకు ఉక్కు మంత్రిత్వ శాఖ సిద్ధం అవుతున్నట్టు సమాచారం. ప్రైవేట్ సంస్థలకు కాకుండా.. ప్రభుత్వ రంగంలోని సెయిల్‌లో విలీనం చేయడానికి అభ్యంతరాలు రాకపోవచ్చనే అభిప్రాయంలో కమలనాథులు ఉన్నారట. దీంతో విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అనే సెంటిమెంట్‌ను తాత్కాలికంగా గౌరవించడం ద్వారా వ్యతిరేకతను తగ్గించుకునే పనిలో పడ్డారట. ఇందులో వాస్తవాలు ఎలా ఉన్నా.. వస్తున్న లీకులు మాత్రం బీజేపీ రాజకీయ ఆలోచనలకు అనుగుణంగా ఉన్నాయన్నది నిపుణుల మాట. మరి.. ఢిల్లీ బీజేపీ నాయకత్వం ఏం చేస్తుందో.. విశాఖ జనం ఎలా రిసీవ్ చేసుకుంటారో, బీజేపీకి రాజకీయంగా కలిసి వస్తుందో లేదో చూడాలి.

## ఏరాసుకు చెక్ పెట్టినట్టేనా..?

కర్నూలు, సెప్టెంబర్ 18:ఏరాసు ప్రతాపరెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఏరాసు ప్రస్తుతం టీడీపీలో ఉన్నారు. గతంలో ఆత్మకూరు, శ్రీశైలం నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. నియోజకవర్గాల పునర్విభజనలో ఆత్మకూరు పోయి.. శ్రీశైలం రావడంతో అక్కడా పాగా వేశారు. రాష్ట్ర విభజనతో రాష్ట్రంలో పొలిటికల్ మూడ్ గమనించి.. 2014 ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌ను వీడి టీడీపీ కండువా కప్పేసుకున్నారు ఏరాసు. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో టీడీపీ టికెట్‌పై పాణ్యంలో పోటీ చేసి ఓడిపోయారు. 2014-2019 మధ్య పాణ్యం టీడీపీ ఇంఛార్జ్‌గా ఉన్నప్పటికీ చురుకైన పాత్ర పోషించలేదు. కేడర్‌కు అందుబాటులో లేరనే చర్చ నడిచింది. 2019లో మాజీ మంత్రికి టీడీపీ టికెట్ దక్కలేదు. దాంతో రాజకీయాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు ఏరాసు.ఇప్పుడు ఏరాసు ప్రతాప్‌రెడ్డి తిరిగి యాక్టివ్ పాలిటిక్స్‌లోకి రావాలని చూస్తున్నారట. పాత సీటు శ్రీశైలంపై కర్చీఫ్ వేసినట్టు సమాచారం. టీడీపీలో చేరాక పాణ్యం షిఫ్ట్ అయినా అక్కడికి చుట్టపు చూపుగానే వెళ్తున్నారట. ఆత్మకూరులో సొంత ఇల్లు ఉంది. ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేయాలంటే శ్రీశైలం మల్లన్నే తనకు దిక్కు అనుకున్నారో ఏమో.. ఆత్మకూరులోని తన ఇంటికి మరమ్మతులు చేయిస్తున్నారట. ఆత్మకూరులో ఉంటూనే శ్రీశైలంలో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేయాలని ఆసక్తి చూపిస్తున్నారట ఏరాసు. చంద్రబాబుకు ఒక విన్నపం కూడా చేశారట. అక్కడి నుంచి సమాధానం ఏం వచ్చిందో ఏమో.. మాజీ మంత్రి మాత్రం శ్రీశైలంలో తన పాత పరిచయాలను పునరుద్ధరించుకునే పనిలో పడ్డారట.ప్రస్తుతం శ్రీశైలం టీడీపీ ఇంఛార్జ్‌గా మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు. ఆ విషయం ఏరాసుకు తెలియంది కాదు. రాజశేఖర్‌రెడ్డి ఇంఛార్జ్‌గా ఉన్నా.. యాక్టివ్‌గా లేరనే టాక్ నడుస్తోంది. ఇందుకు రకరకాల కారణాలు ప్రచారంలో ఉన్నాయి. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి స్వీప్ చేసేశారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయట. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని శ్రీశైలంలో తనకు టీడీపీ ఛాన్స్ ఇవ్వొచ్చనే అభిప్రాయంలో ఏరాసు ఉన్నారట. అయితే టీడీపీ చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమంలో రాజశేఖర్‌రెడ్డి చురుకుగా పాల్గొనడంతో సమీకరణాలు మారుతున్నాయనే వాదన ఉందట.శ్రీశైలంలో ఏరాసు ఎంట్రీతో టీడీపీలో రచ్చ మొదలవుతుందనే చర్చ జరుగుతోంది. ఇది గమనించిన మాజీ మంత్రి క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారట. టికెట్ ఇచ్చినా ఇవ్వకపోయినా తాను టీడీపీలోనే ఉంటానని.. పార్టీ మారేది లేదని చెబుతున్నారట. పైగా వైసీపీ టికెట్ ఆఫర్ చేసినా.. డబ్బులు ఇస్తామని చెప్పినా అక్కడికి వెళ్లబోనని స్పష్టత ఇస్తున్నారట. దీంతో టీడీపీ టికెట్ కోసం ఏరాసు సీరియస్‌గా ప్రయత్నిస్తున్నారా లేదా అని పార్టీ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి. టీడీపీ టికెట్ అడుగుతూ.. వైసీపీ ప్రస్తావన ఎందుకు అనేది కొందరి ప్రశ్న. మరి.. శ్రీశైలం టీడీపీలో ఏం జరుగుతుందో చూడాలి.

# కోడెల శివరామ్ కు షాక్...!



గుంటూరు, సెప్టెంబర్ 18, :పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం టీడీపీలో గతంలో ఎన్నడూ లేనంత రాజకీయం ఇప్పుడు జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేయాలని దివంగత కోడెల శివప్రసాదరావు తనయుడు కోడెల శివరాం కోటి ఆశలు పెట్టుకున్నారు. తండ్రి మరణం తర్వాత సత్తెనపల్లి కేంద్రంగా.. అనేక కార్యక్రమాలు చేస్తున్నారు కూడా. టీడీపీ టికెట్ విషయంలో పార్టీ నేతల ద్వారా లాబీయింగ్ చేస్తున్నారు. అయితే శివరాంపై స్థానికంగా టీడీపీ నేతల్లో వ్యతిరేకత ఉంది. కోడెల శివప్రసాద్ ఉన్న సమయంలో వచ్చిన ఆరోపణలు శివరామ్‌కు ప్రతికూలంగా మారాయి. కొంతకాలంగా వాటిని అధిగమించి.. మంచి మార్కులు కొట్టే ప్రయత్నంలో కోడెల తనయుడు ఉన్నారు. అయితే అవేమీ వర్కవుట్ కావడం లేదని తాజా పరిణామాల ద్వారా తెలుస్తోంది.ఈ మధ్యే సత్తెనపల్లి టీడీపీ టికెట్ తనకే అని శివరాం ప్రచారం చేసుకున్నారు. పార్టీ శ్రేణులకు సంకేతాలు పంపేశారు. శివరామ్‌కు పోటీగా టీడీపీలో మరోవర్గం కూడా పావులు కదడవంతో సమన్య శ్రుతి మించింది. చివరకు టీడీపీ అధిష్ఠానం జోక్యం చేసుకోక తప్పలేదు. టికెట్ ఆశిస్తున్న శివరామ్‌కు చావు కబురు చల్లగా చెప్పారట పార్టీ పెద్దలు. సత్తెనపల్లి అన్న క్యాంటీన్ వివాదంపై శివరాం వివరణ కోరిన టీడీపీ.. వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇచ్చేది లేదని కుండబద్దలు కొట్టేసిందట. అంతేకాదు.. పార్టీ కోసం పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ఈ అంశమే ప్రస్తుతం సత్తెనపల్లి టీడీపీలో హాట్ టాపిక్‌గా మారిపోయింది.టీడీపీ అధిష్ఠానం సమాధానం విన్న తర్వాత కోడెల శివరాం ఏం చేస్తారన్నది ప్రస్తుతం ఆసక్తి కలిగిస్తోంది. ఈ ఏడాది కోడెల శివప్రసాద్ వర్ధంతిని పెద్ద ఎత్తున చేయాలని ఆయన భావిస్తున్నారు. ఈ కార్యక్రమానికి అధిష్ఠానం నుంచి ఎవరు వస్తారు? వచ్చినవాళ్లు శివరామ్‌ను బుజ్జగిస్తారా? లేక శివరామే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారా అనేది ప్రశ్నగా ఉంది. ఈ దఫా కోడెల తనయుడికి టికెట్ ఇవ్వకూడదని పార్టీ నిర్ణయించిందంటే.. ఆయన్ని పక్కన పెట్టినట్టేనా అనే అనుమానాలు కేడర్‌లో ఉన్నాయట. ఒకప్పుడు గుంటూరు జిల్లా టీడీపీలో కోడెల అంటే తెలుగుదేశం పార్టీ.. టీడీపీ అంటే కోడెల అన్నట్టు ఉండేది. అలాంటిది పెద్దాయన మరణం తర్వాత పరిస్థితి మారిపోయింది. గత ఎన్నికల మాదిరే ఈసారీ కోడెల తనయుడిని దూరం పెడతారని అనుకుంటున్నారట.తాజా పరిణామాలపై శివరాం ఎక్కడా స్పందిచకపోయినా.. ఆయన మనసులో ఏముందన్నది ప్రశ్న. రెబల్‌గా బరిలో ఉంటారా? లేక పార్టీ మారి పోటీ చేస్తారా అనే చర్చ సాగుతోంది. కొంత కాలంగా సత్తెనపల్లి కేంద్రంగా ఆయన చేస్తున్న కార్యక్రమాలే ఈ ప్రచారానికి బాట వేస్తున్నాయి. ఇంకోవైపు ? సత్తెనపల్లి టికెట్‌ను పొత్తులో భాగంగా టీడీపీ వదులు కుంటుందనే టాక్ నడుస్తోంది. మరి.. తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగించేందుకు శివరాం కీలక ప్రకటన చేస్తారో.. లేక పార్టీ పెద్దలు చెప్పినట్టు టీడీపీ ఇచ్చే బాధ్యతలతో సరిపెట్టుకుంటారో చూడాలి.

## తిరుమలలో ఎలక్ట్రిక్ బస్సులు




తిరుమల, సెప్టెంబర్ 18:తిరుమల వెంకన్న సన్నిధి పచ్చని హరిత తోరణాలు, మంత్రముగ్ధులను చేసే సెలయేరుల సవ్వళ్ళకి నెలవు. ప్రకృతిని ఆస్వాదించాలన్నా.. చల్లని స్వామి వారి చూపు మనపై పడాలన్నా ఏడుకొండలు ఎక్కాల్సిందే. గతంలో నడక, గుర్రపు స్వారీ, ఎడ్ల బండి మీద మాత్రమే భక్తులు తిరుమలకు చేరుకునేవారు. ప్రస్తుతం నడక మార్గంతో పాటుగా రోడ్డు మార్గం సైతం అందుబాటులో ఉంది. పర్యావరణానికి అధికంగా బాధించే మొదటి అంశమైనా ప్లాస్టిక్ ను టీటీడీ ఇప్పటికే నిషేధించింది. దీంతో భూగర్భ కలుషితం తగ్గినా.. వాయు కాలుష్యం అధికంగా ఉంది. దీనికి ఏకైక ప్రత్యామ్నాయం ఎలక్ట్రికల్ వాహనాలే. ఇప్పటికే టీటీడీలో పనిచేసే విభాగాధిపతులకు ఎలక్ట్రికల్ వాహనాలను అందించింది టీటీడీ. ఇప్పుడు ఆర్టీసీ వంతుగా బ్రహ్మోత్సవాల నాటి నుంచి తిరుమలలో ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు చక్కర్లు కొట్టనున్నాయి. దాని స్పెషలిటీ ఎంతో ఉప్పుడు చూద్దాం.ఆహ్లాదకరమైన వాతావరణం తిరుమల సొంతం. తిరుమలకి వచ్చే ప్రతి భక్తునికి శ్రీవారి దివ్య ఆశీస్సులతో పాటుగా ప్రకృతి అందాలు బోనస్‌గా లభిస్తాయి. అయితే వాయు కాలుష్యం కారణంగా తిరుమలలో సైతం పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. దీంతో టీటీడీ పర్యావరణంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది టీటీడీ. వాయుకాలుష్య నివారణకు ఆర్టీసీ సైతం తన వంతుగా ఎపెక్ట్రికల్ వాహనాలు తిరుమలకు అందుబాటులోకి తీసుకు రానుంది.తిరుమల-తిరుపతి, తిరుపతి- విమానాశ్రయం మధ్య 64, తిరుపతి నుంచి నాన్ స్టాప్ ప్రాతిపధికన నెల్లూరు , మదనపల్లె, కడప పట్టణాలకు 12 చొప్పున ఈ ఎలక్ట్రిక్ బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. బస్సు రూపకల్పన ఆకర్షణీయంగా తయారు చేశారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఘాట్‌లో ప్రయాణానికి అనుకూలంగా ఉండేలా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారన్నారు. ప్రయాణికులు కూడా ఏసీ బస్సులను ఆదరిస్తారని భావిస్తున్నామన్నారు.తిరుమల కొండకు మినహా ఇతర మార్గాల్లో తిరిగే బస్సులు 12మీటర్ల పొడవుతో 50సీట్ల సామర్థ్యంతో వస్తాయన్నారు.. వచ్చే ఐదేళ్లలో పూర్తిస్థాయిలో కరెంటు బస్సులే అందుబాటులోకి వచ్చే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని వెల్లడించారు. ఘాట్‌లో ఈ బస్సుల నిర్వహణకు సంబంధించి విధివిధానాలు త్వరలో నిర్ణయిస్తామన్నారు. ఇక్కడ డ్రైవింగ్ స్కూల్లో శిక్షణ పొందిన అభ్యర్థులకే కరెంటు బస్సు డ్రైవర్లుగా అవకాశం కల్పించాలన్న ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తున్నామని తెలియజేశారు. ఈనెల 27న శ్రీవారి బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రితో ఈ విద్యుత్ బస్సులను ప్రారంభించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆర్టీసీ డ్రైవర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. త్వరలోనే మరిన్ని ఎలక్ట్రిక్ బస్సులు తిరుపతికి రానున్నాయి. అలిపిరి డిపోకు చేరిన నూతన కరెంటు బస్సును అధికారులు పరిశీలించారు.

# బాబు అడ్డాకు జగన్..!

తిరుపతి, సెప్టెంబర్ 18 :ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఈ నెల 22న కుప్పంలో పర్యటించనున్నారు. జగన్ తొలిసారి టీడీపీ అధినేత చంద్రబాబు నియోజకవర్గమైన కుప్పంలో కాలుమోపుతున్నారు. గత ఎన్నికల ప్రచారంలోనూ ఆయన కుప్పంలో పర్యటించలేదు. ఆయన పాదయాత్ర కుప్పం మీద నుంచి సాగకపోవడమే ఇందుకు కారణం. అయితే తొలిసారి పర్యటనకు వెళుతున్న జగన్ కు భారీ ఎత్తున స్వాగతం పలికేందుకు, జనసమీకరణ చేసేందుకు పార్టీ నేతలు సిద్ధమవుతున్నారు. కుప్పంలో జగన్ పర్యటనను ఫుల్లు సక్సెస్ చేసి చంద్రబాబుకు నిద్రపట్టకుండా చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. నిజానికి ముఖ్యమంత్రి పర్యటనకు వస్తున్నప్పుడు ప్రొటోకాల్ ప్రకారం ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే కూడా పాల్గొనాల్సి ఉంటుంది. ప్రభుత్వం నుంచి ఆహ్వానం కూడా పంపాల్సి ఉంటుంది. జగన్ కుప్పం మున్సిపాలిటీలో 66 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో కూడా పాల్గొంటారని తెలిసింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా జగన్ కుప్పం పర్యటనలో చంద్రబాబు పాల్గొంటారా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే చంద్రబాబు ఈ కార్యక్రమాలకు దూరంగా ఉంటారనే అనుకోవాలి. ఎందుకంటే అసెంబ్లీలోకే అడుగుపెట్టనని శపథం చేసిన చంద్రబాబు జగన్ పాల్గొనే సభకు ఆయన హాజరవుతారని అనుకోలేం. అయితే కొద్దికాలం క్రితం చంద్రబాబు తన నియోజకవర్గమైన కుప్పం పర్యటనకు వెళ్లినప్పుడు వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య పెద్దయెత్తున ఘర్షణ తలెత్తింది. ఇరువర్గాలు రాళ్లతో పరస్పరం దాడులు చేసుకున్నాయి. ఇరువర్గాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో జగన్ పర్యటనలోనూ ఉద్రిక్తత తలెత్తే? అవకాశముందని ఇంటలిజెన్స్ వర్గాలు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. దీంతో జిల్లా పోలీసులు ముఖ్యమంత్రి పర్యటనకు ముందుగానే టీడీపీలో ముఖ్యమైన కార్యకర్తలను అదుపులోకి తీసుకునే అవకాశాలయితే కనిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా కుప్పం నియోజకవర్గాన్ని గెలుచుకోవాలన్న లక్ష్యంతో జగన్ కుప్పంలో పర్యటిస్తున్నారు.జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులకు అనేక సార్లు చంద్రబాబు వెళ్లారు కాని, కుప్పానికి మాత్రం జగన్ వెళ్లలేదు. తొలిసారి వెళుతుండటంతో నియోజకవర్గానికి మరిన్ని వరాలు ప్రకటించే అవకాశముందంటున్నారు. జగన్ చేసే ప్రకటన పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రాజకీయంగా చంద్రబాబును ఇబ్బంది పెట్టేందుకే జగన్ కుప్పం పర్యటనను ఎంచుకున్నారని టీడీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. పులివెందులలో తాము కూడా మినీమహానాడు పెడతామని హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కుప్పంలో జగన్ పర్యటన రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. టీడీపీ కూడా జగన్ పర్యటనలో నల్లజెండాలను ప్రదర్శించాలని సిద్ధమవుతుందన్న సమాచారంతో ఇటు పోలీసులు, అటు పార్టీ వర్గాలు అప్రమత్తమయ్యారు. మరి ఏం జరుగుతుందన్న టెన్షన్ కుప్పంలో నెలకొంది.

# సినిమా పోస్ట్

## ఆస్కార్ వస్తే... జక్కన్న ఇంట్రెస్టింగ్ కామెంట్స్



టాలీవుడ్ జక్కన్న రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'ఆర్ఆర్ఆర్' సినిమా ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వెయ్యి కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన జక్కన్న సినిమా ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో ఇండియన్ సినిమా కు ఖ్యాతిని తీసుకు వచ్చే విధంగా గౌరవాన్ని దక్కించుకుంటూ ఉంది. ఇటీవల టొరొంటో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ లో రాజమౌళి పాల్గొని ఆర్ ఆర్ ఆర్ సినిమా విశేషాలను అక్కడి వారితో మీడియాతో షేర్ చేసుకున్నాడు. అతి పెద్ద స్క్రీన్ పై అక్కడి ప్రేక్షకులతో కలిసి ఆర్ ఆర్ ఆర్ సినిమా ను చూశారు. ఆ సమయంలో ప్రేక్షకుల స్పందన కు సర్ ప్రైజ్ అయ్యాడట. ఇక ఆర్ ఆర్ ఆర్ సినిమాకు ఆస్కార్ ఖాయం అంటూ వస్తున్న వార్తల నేపథ్యంలో జక్కన్న ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆర్ ఆర్ ఆర్ సినిమా కు ఆస్కార్ వచ్చినంత మాత్రాన తన తదుపరి సినిమాల యొక్క వ్యూహాలు మారవు అన్నట్లుగా జక్కన్న క్లారిటీ ఇచ్చాడు. అంటే ఆస్కార్ అవార్డు వస్తే హాలీవుడ్ లో సినిమాలు చేయడం లేదంటే హిందీలో సినిమాలు చేయడం వంటివి చేయను అని ఆయన క్లారిటీ ఇచ్చాడు. ముందస్తుగా తాను అనుకున్న ప్రకారమే ఆస్కార్ వచ్చినా ముందుకు సాగుతాను అన్నాడు. ఇక ఆస్కార్ అవార్డు మా సినిమాకు వస్తే కేవలం ఆర్ ఆర్ ఆర్ టీమ్ కి మాత్రమే కాకుండా దేశ వ్యాప్తంగా ఉన్న ఫిల్మ్ మేకర్స్ కి గొప్ప బూస్ట్ ను ఇస్తుందని జక్కన్న అభిప్రాయం వ్యక్తం చేశాడు. అంతర్జాతీయ స్థాయిలో సినిమాకు మంచి గుర్తింపు రావడం అనేది ప్రతి ఒక్క నటీ నటులకు మరియు సాంకేతిక నిపుణులకు గౌరవం అన్నట్లుగా జక్కన్న అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఎన్టీఆర్ మరియు రామ్ చరణ్ లు కొమురం భీమ్ మరియు అల్లూరి సీతా రామ రాజు పాత్రల్లో నటించిన ఈ సినిమాలో ఆలియా భట్.. అజయ్ దేవగన్.. శ్రియ ఇంకా పలువురు నటీ నటులు ఉన్నారు. సినిమాలోని విజువల్ ఎఫెక్ట్స్ అద్భుతంగా ఉన్నాయి అంటూ అంతర్జాతీయ స్థాయి సినీ ప్రముఖుల తో కూడా టాక్ దక్కించుకుంది. ఈ సినిమా ఆస్కార్ నామినేషన్ దక్కించుకున్నా కూడా ఇండియన్ సినిమా కు చాలా పెద్ద విషయం అన్నట్లే. ముందు ముందు మరిన్ని ఆర్ ఆర్ ఆర్ వంటి సినిమా వచ్చేందుకు జక్కన్న అన్నట్లుగా బూస్ట్ ఇచ్చినట్లు అవుతుందని అంతా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## జెర్సీ దర్శకుడితో చెర్రీ ఆగలేదింకా..



జెర్సీ అనే జాతీయ అవార్డ్ సినిమా తీయడంతో యువదర్శకుడు గౌతమ్ తిన్ననూరి పేరు ఒక్కసారిగా మార్మోగిన సంగతి తెలిసిందే. తొలి చిత్ర దర్శకుడిగా అతడు తన సినిమాతో అరుదైన గౌరవం అందుకున్నాడు. ఈ సినిమా సంచలన విజయం సాధించడంతో పాటు హిందీలోను రీమేకైంది. ఇందులో నటించిన నానీకి నటుడిగా గొప్ప పేరొచ్చింది. ఆ తర్వాత రామ్ చరణ్ ని డైరెక్ట్ చేసే గోల్డెన్ ఛాన్స్ కొట్టేసాడు గౌతమ్. ఇంతకుముందే ప్రాజెక్ట్ కన్ఫర్మ్ అయింది. అయితే మెగాస్టార్ చిరంజీవికి గౌతమ్ తిన్ననూరి వినిపించిన కథ ఆకట్టుకోకపోవడంతో ఆ ప్రాజెక్ట్ ఆగిపోయిందని వార్తలు వచ్చాయి. కానీ ఇప్పుడు మెగా క్యాంప్ నుండి వచ్చిన తాజా అప్ డేట్ ప్రకారం.. ఈ ప్రాజెక్ట్ ఇంకా ఆన్ లోనే ఉందని.. త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారని వెల్లడించింది. ఈ వార్త మెగా ఫ్యాన్స్ ని చాలా సంతోషానికి గురి చేసింది. మరి ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు కార్యరూపం దాలుస్తుందో చూడాలి. ప్రస్తుతం రామ్ చరణ్ శంకర్ దర్శకత్వంలో భారీ పాన్ ఇండియా సినిమా చేస్తున్నాడు. ఆర్.సి15 అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోంది. అలాగే మరోవైపు కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కి చరణ్ టచ్ లో ఉన్నాడు.

## ఈ ఫ్లాప్స్ మంచివి కాదమ్మాయిలు!

సౌత్ సినిమా ఇండస్ట్రీలో గత కొంతకాలంగా భారీ స్థాయిలో రెమ్యునరేషన్స్ అందుకుంటూ స్టార్ హీరోయిన్స్ గా కొనసాగుతున్న ముగ్గురు హీరోయిన్స్ ఇటీవల మాత్రం ఊహించిన విధంగా వరుసగా అపజయలను ఎదుర్కొంటున్నారు. వారు మరెవరో కాదు మహానటి సినిమాతో జీవితానికి సరిపడేంత గుర్తింపు అందుకున్న కీర్తి సురేష్ తో పాటు ఉప్పెనతో యువతకు బాగా కనెక్ట్ అయిపోయిన కీర్తి సురేష్ కూడా వరుస డిజాస్టర్లతో సతమతమవుతోంది. మరోవైపు గ్లామరస్ బ్యూటీ పూజా హెగ్డే కూడా పెద్ద సినిమాలతోనే చాలా దారుణమైన ఫలితాలను చూడాల్సి వస్తుంది. కీర్తి సురేష్ అయితే బ్యాక్ టూ బ్యాక్ 6 డిజాస్టర్స్ చూసింది. మొదటి నుంచి కూడా తన ప్రతి సినిమాలో పాత్రకు ప్రాధాన్యత ఉంటేనే నటించడానికి ఒప్పుకుంటూ వస్తోంది. అయితే మహానటి సినిమా తర్వాత అమ్మడు సరైన సక్సెస్ చేసింది లేదు. మహానటి తర్వాత చేసిన పెంగ్విన్ మిస్ ఇండియా సఖి మూడు సినిమాలు కూడా ఓటీటీ లోనే రిలీజ్ అయ్యాయి. ఈ సినిమాలకు అనుకున్నంతగా హైప్ లేకపోవడంతో ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ లోనే విడుదల చేయాల్సి వచ్చింది. ఈ సినిమాలు ఏవీ పూర్తిస్థాయిలో మెప్పించలేదు. ఇక రజనీకాంత్ తో నటించిన పెద్దన్న సినిమా కూడా అప్సెట్ చేసింది. ఆ తర్వాత మహేష్ బాబు సర్కారు వారి పాట కూడా పూర్తిస్థాయిలో అయితే సక్సెస్ కాలేకపోయింది. మరోవైపు ఉప్పెన సినిమాతో ట్రాక్లోకి వచ్చిన కృతి శెట్టి ఆ తర్వాత బంగార్రాజు సినిమాతోనే కోటి వరకు రెమ్యునరేషన్ అందుకుంది. ఇక తర్వాత చేసిన కమర్షియల్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద దారుణంగా చతికిల పడ్డాయి. మాచర్ల నియోజకవర్గం - ది వారియర్ సినిమాల ఫలితాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక రీసెంట్ గా వచ్చిన 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' మొదటి రోజే నెగటివ్ టాక్ ను సొంతం చేసుకుంది. ఇక ఇటీవల కాలంలో టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాకుండా సౌత్ ఇండియా కూడా అత్యధిక రెమ్యునరేషన్ అందుకున్న స్టార్ హీరోయిన్స్లలో పూజ హెగ్డే టాప్ లిస్టులో కొనసాగింది. అయితే ఈ బ్యూటీ ఎన్నో ఆశలు పెట్టుకున్న




3 పెద్ద సినిమాలు తీవ్రంగా నిరాశపరుచాయి. ముఖ్యంగా విజయ్ బీస్ట్ సినిమాతో పాటు రాధే శ్యామ్ రెండు కూడా ఫ్లాప్ అయ్యాయి. అలాగే మెగా మల్టీస్టారర్ 'ఆచార్య' కూడా మరో డిజాస్టర్ గా నిలిచింది. ఏది ఏమైనా కూడా ఈ ముగ్గురు హీరోయిన్లు మొదట్లో ఊహించని స్థాయిలో క్రేజ్ అందుకొని మళ్లీ ఆ వెంటనే వరుసగా డిజాస్టర్స్ ఎదుర్కొంటున్నారు. మరి తదుపరి సినిమాలతో అయినా ఫామ్ లోకి వస్తారో లేదా చూడాలి.

## సూర్య అనే గురువుతో రానా అనే శిష్యుడు!



కోలీవుడ్ స్టార్ సూర్య..టాలీవుడ్ రానా మధ్య బాండింగ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇద్దరు మంచి స్నేహితులు. అంతకు ముందు మంచి గురుశిష్యులు. రానా సూర్యని గురువులా భావిస్తాడు. తనని భల్లాల దేవుణ్ణి చేసింది...డేనియల్ శేఖర్ గా మార్చింది..తన లో సిసలైన నటుడ్ని బయటకు తీసింది సూర్య అని రానా ఎంతో గర్వంగా చెబుతుంటారు. ఆ రకంగా మొదలైన ఇద్దరి ప్రయాణం మంచి స్నేహితులుగా మార్చింది. మరి ఆ గురు శిష్యులు కం స్నేహితులు ఒకే ఫ్రేమ్ లో కనిపనిస్తే ఇంకెంత అందంగా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. మరి ఆ ద్వయం అలాంటి ప్లానింగ్ చేస్తుందా? అంటే అవుననే అనిపిస్తుంది. ఇటీవలి కాలంలో సూర్య-రానా ఇద్దరు రెగ్యులర్ గా కలుసుకుంటున్నారు. రానా సినిమా ఈవెంట్లకి సూర్య అతిధిగా హాజరైతే..సూర్య సినిమా వేడుకలకు రానా సైతం తప్పక చెన్నైలో హాజరవుతున్నారు. ఇటీవలి అలాంటి సన్నివేశం ఒకటి చోటు చేసుకుంది. ఇద్దరు ఓ వేడుకలో సందడి చేసారు. మనసారా చేతులు కలిపి ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆ ఇద్దరి మధ్య కట్టప్ప( సత్యరాజ్) కనిపిస్తున్నాడు. ఇద్దర్నీ అలా చూసి కట్టప్ప మురిపోతున్నారు. ఇక సూర్య-రానాకి వరల్డ్ సినిమాపై మంచి నాలెడ్జ్ ఉంది. ఇద్దరి మధ్య అలాంటి డిస్కషన్ ఒకటి సాగినట్లు కనిపిస్తుంది. మాటల మధ్యలో ఇద్దరం కలిసి నటిస్తే ఎలా ఉంటుంది? అన్న క్వశ్చన్ సైతం రె యిజ్ అయినట్లు కోలీవుడ్ మీడియాలో కథనాలొస్తున్నాయి. మరి అందుకు ఎంత సమయం పడుతుందన్నది చెప్పలేం గానీ..ఆ ద్వయం కోసం మాత్రం కోలీవుడ్..టాలీవుడ్ మేకర్స్ కథలు సిద్ధం చేయడం మాత్రం పక్కా అని చెప్పొచ్చు. ఇద్దరు కోలీవుడ్..టాలీవుడ్ కి బాగా సుపరిచితులు. తమిళ హీరోలంతా తెలుగు మార్కెట్ పై దృష్టి పెట్టిన సందర్భం ఇది. ఈ నేపథ్యంలో సూర్య ఓ స్ట్రెయిట్ సినిమా చేస్తే ..అందులో రానా కూడా నటిస్తే ఎలా ఉంటుంది? ఆ కాంబినేషన్ ఊహకందనిదిగానే ఉంటుందంటూ అభిమానులు సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. ఆ కోరిక ఎంత త్వరగా నెరవేరితే అంత హ్యాపీ అంటున్నారు. ప్రస్తుతం సూర్య-రానా ఎవరి సినిమాలతో వాళ్లు బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.

## కింగ్ దుష్యంత్ మరో బాహుబలి కాగలడా?




ఫ్యామిలీమ్యాన్ సిరీస్ తో సమంత పాన్ ఇండియా స్టార్ డమ్ ని అందుకున్న సంగతి తెలిసిందే. ఊ అంటావా సాంగ్ తో తన రేంజు అమాంతం మారిపోయింది. ఇప్పుడు వరుసగా బాలీవుడ్ చిత్రాలకు సమంత సంతకాలు చేస్తోంది. ఉత్తరాది గుండెల్లో సామ్ వైరస్ ఒణుకు పుట్టిస్తోంది. సమంత నటిస్తున్న ఇతర సినిమాల విషయానికి వస్తే..శాకుంతలం తన కెరీర్ లో ఎంతో ప్రత్యేకమైనదని చెబుతున్నారు. పౌరాణిక నేపథ్యంలో వస్తోన్న ఈ సినిమాలో శకుంతల దుష్యంతుల ప్రేమ కథను తెరపై చూపించనున్నారు గుణ శేఖర్. మహాభారతంలోని ఆదిపర్వం నుండి ఎంపిక చేసుకున్న కథాంశమిది. ఈ చిత్రంలో కథానాయకుడికి నటనకు స్కోప్ ఉంది. కింగ్ దుష్యంత్ గా హిందీ నటుడు దేవ్ మోహన్ పర్ఫెక్ట్ ఫిట్ అయ్యాడు. అతడి స్ఫురద్రూపానికి ఈ పాత్రను ఆఫర్ చేసిన గుణశేఖర్ ప్రశంసలు అందుకుంటున్నాడు. నేడు(18 సెప్టెంబర్) దేవ్ మోహన్ బర్త్ డే సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ చిత్రబృందం మరో కొత్త పోస్టర్ ని రిలీజ్ చేసింది. ఇందులో ఠీవిగా రారాజు దుష్యంత్ గుర్రంపై వెళుతూ కనిపించాడు. దుష్యంత్ లుక్ ఎంతో రాజసంతో ఇంప్రెస్సివ్ గా ఆకట్టుకుంది. అయితే అతడికి ఎంపిక చేసుకున్న కాస్ట్యూమ్స్ లో బాహుబలి కాస్ట్యూమ్ కోయిన్సిడెన్స్ ఆశ్చర్యపరిచింది. నాటి కాలంలో రాజులు ఇలాంటి కవచాలను ధరించేవారు సరే.. మరీ ఇంచుమించు అలాగే ఉండే డ్రెస్ ని డిజైన్ చేయడం సరికాదేమో! కింగ్ దుష్యంత్ ని బాహుబలితో పోలిస్తే అది ప్రమాదం. సృష్టిలో రారాజు ఒక్కడే .. అది బాహుబలి ప్రభాస్ మాత్రమేనని నమ్మే రెబల్ ఫ్యాన్స్ కి గుణశేఖర్ సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఆ రేంజులో దుష్యంతుని పాత్రను తీర్చిదిద్దాల్సి ఉంటుంది. మరి అలాంటి ఛాలెంజ్ ని ఆయన స్వీకరించారా? దీనికి తెరపైనే సమాధానం దొరుకుతుందేమో? గుణ డీ.ఆర్.పి టీమ్ వర్క్స్ తో కలిసి దిల్ రాజు సమర్పణలో ఈ చిత్రాన్ని నిర్మించగా మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ రిలీజ్ తేదీపై ఇంకా క్లారిటీ లేదు. పోస్టర్ లోనూ డేట్ వేయలేదు ఇంకా. మునుముందు దీనిపై వంద శాతం కన్ఫర్మేషన్ తో అప్ డేట్ రావాల్సి ఉంది. తెలుగు-తమిళం-కన్నడ-మలయాళం-హిందీలో అత్యంత భారీగా విడుదల కానున్న శాకుంతలంలో దుష్యంత్ పాత్ర ఏమేరకు మెప్పిస్తుంది? అన్నది వేచి చూడాలి. ముఖ్యంగా ఈ సినిమాతో గుణ హిందీ ఆడియెన్ ని భారీగా టార్గెట్ చేస్తున్నట్టే కనిపిస్తోంది. రుద్రమదేవి తరహా స్ట్రగుల్ ఇప్పుడు లేదు గనుక వీఎఫ్ఎక్స్ సహా యాక్షన్ దృశ్యాల్లో మెరుపులు మెరిపిస్తారనే ఆశిద్దాం. దుష్యంత్ పాత్రధారి దేవ్ కి తుపాకి తరపున శుభాకాంక్షలు.

## మంచు "జిన్నా" నుండి గోలిసోడా సాంగ్ ప్రోమో రిలీజ్!




విష్ణు మంచు హీరోగా డైరెక్టర్ సూర్యా దర్శకత్వం లో తెరకెక్కుతున్న చిత్రం జిన్నా. ఏవిఏ ఎంటర్ టైన్మెంట్ మరియు 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై ఈ చిత్రాన్ని విష్ణు మంచు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి డాక్టర్ మంచు మోహన్ బాబు సమర్పకులు గా వ్యవహరిస్తున్నారు. పాయల్ రాజ్ పుత్, సన్నీ లియోన్ లు లేడీ లీడ్ రోల్స్ లో నటిస్తున్న ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుండి గోలిసోడా సాంగ్ ప్రోమో ను చిత్ర యూనిట్ విడుదల చేయడం జరిగింది. ఈ ప్రోమో చాలా బాగుంది. అనూప్ రూబెన్స్ సంగీతం అందించిన ఈ పాటకు బాలాజీ లిరిక్స్ రాయగా, నకాష్ అజీజ్, నూతన మోహన్ లు పాడారు. ఈ పాటకు ప్రభుదేవా కొరియోగ్రఫీ అందించడం జరిగింది. ఈ ప్రోమో కు సంబంధించిన ఫుల్ సాంగ్ ను సెప్టెంబర్ 19 ఉదయం 11:12 గంటలకు విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. విష్ణు మంచు నటిస్తున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్టనర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com